

మన
# జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక

MJP NEWS TELUGU

సంపుటి : 6 సంచిక : 212 పేజీలు : 9 వెల : రూ.2/- 16-04-2024 వైఎస్సార్ కడప

## ఇరాన్-ఇజ్రాయెల్ సంక్షోభం ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు!

న్యూ ఢిల్లీ మన జనప్రగతి ఏప్రిల్ 15:- ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య సంక్షోభం నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. విదేశాల్లోని భారతీయుల రక్షణ తమ ప్రభుత్వ తొలి ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ మూడోసారి అధికారంలోకి వస్తే.. ఉద్రిక్తతలు చెలరేగుతున్న ప్రాంతాలలో ఉన్న భారతీయ పౌరుల జీవితాలకు భద్రతకు ప్రాధాన్యం ఇస్తామన్నారు. కాగా, సిరియాలోని ఎంబసీ కార్యాలయంపై వైమానిక దాడికి ప్రతిస్పందనగా ఇజ్రాయెల్‌పై ఇరాన్ 300కి పైగా క్షిపణులు ప్రయోగించిన



సంగతి తెలిసిందే.

ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. "ఇటీవల ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల మధ్య తరచూ అనిశ్చిత పరిస్థితులు నెలకొంటున్నాయి. అనేక ప్రాంతాలలో యుద్ధం లాంటి పరిస్థితులు ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఉద్రిక్తంగా ఉంది. ప్రపంచ దేశాల్లో శాంతి లేదు. ఇటువంటి సమయంలో దేశ పౌరుల భద్రతకు భరోసా ఇవ్వడం చాలా ముఖ్యం. విదేశాలలో ఉంటున్న మన ప్రజల భద్రతే మా ప్రభుత్వం లక్ష్యం. యుద్ధ భయం ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న ఈ సమయంలో పూర్తి మెజారిటీతో

## అరవింద్ కేజ్రీవాల్‌కు దక్కని ఊరట

న్యూ ఢిల్లీ మన జనప్రగతి ఏప్రిల్ 15:- మద్యం పాలసీ కేసులో మనీలాండరింగ్ కేసుకు సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తనను మార్చి 21న అరెస్టు చేయడాన్ని సవాలు చేస్తూ ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన



పిటిషన్‌ను ఏప్రిల్ 29న విచారిస్తామని సుప్రీంకోర్టు సోమవారం తెలిపింది. ఏప్రిల్ 9న ఈ పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు తోసిపుచ్చింది. ఢిల్లీ హైకోర్టు తన పిటిషన్‌ను కొట్టివేసిన మరుసటి రోజు ఏప్రిల్ 10న కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో తాను ఇతరులతో కలిసి కుట్ర పన్నారని ఢిల్లీ హైకోర్టు పేర్కొంది. ఈరోజు కేజ్రీవాల్ పిటిషన్‌పై విచారణ చేపట్టిన

## హమాస్ కాల్పుల విరమణ ప్రతిపాదన

న్యూ ఢిల్లీ మన జనప్రగతి ఏప్రిల్ 15:- ఇజ్రాయెల్‌పై ఇరాన్ డ్రోన్ దాడి తర్వాత ఇజ్రాయెల్-హమాస్ వివాదంలో కొత్త మలుపు తిరిగింది. ఇజ్రాయెల్ కాల్పుల విరమణ ప్రతిపాదనను ఎ ్ ా వ ా స్ తిరస్కరించింది. అదే సమయంలో, హమాస్ కొత్త కాల్పుల విరమణ



ప్రతిపాదనను సమర్పించింది. ఇందులో ఇజ్రాయెల్ బందీల విడుదలకు షరతులు విధించారు. హమాస్ కాల్పుల విరమణ, బందీల విడుదల కోసం మధ్యవర్తులకు ఒక ఒప్పందాన్ని అందించింది. అక్టోబర్ 7 నుండి బందీలుగా ఉన్న 129 మందిలో ఎవరినైనా స్వీకరించడానికి ముందు ఇజ్రాయెల్ ఆరు వారాల కాల్పుల వి ం ్ వ ు ణ న ు పాటించాలని డిమాండ్ చేసింది. హీబ్రూ దినపత్రిక హారెట్జ్ నుంచి వచ్చిన నివేదిక ప్రకారం టైమ్స్ ఆఫ్ ఇజ్రాయెల్ ఈ సమాచారాన్ని ఇచ్చింది. యూఎస్ మధ్యవర్తిత్వ ఒప్పందాన్ని తిరస్కరించిన తరువాత ఉగ్రవాద బృందం ప్రతిపాదన శనివారం అర్ధరాత్రి సమర్పించబడింది. నివేదిక ప్రకారం, ప్రతిపాదనలో హమాస్ ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (%×ణఖీ%)పై షరతు

## ఇజ్రాయెల్-ఇరాన్ ఉద్రిక్తత కారణంగా చమురు సంక్షోభం మొదలవుతుందా

న్యూ ఢిల్లీ మన జనప్రగతి ఏప్రిల్ 15 :- శనివారం అర్ధరాత్రి ఇరాన్ తన ప్రధాన శత్రువు ఇజ్రాయెల్‌పై వేగవంతమైన వైమానిక దాడులను ప్రారంభించినప్పుడు మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తత మరింత పెరిగింది. ఇరాన్ 300 కంటే ఎక్కువ డ్రోన్లు, క్షిపణులను ప్రయోగించిందని, వాయు రక్షణ వ్యవస్థ ద్వారా దాదాపు అన్నింటినీ నిలిపివేసినట్లు ఇజ్రాయెల్ చెబుతోంది. ఒకవైపు, ఇజ్రాయెల్ మిత్రదేశమైన అమెరికా రెండు దేశాల మధ్య తదుపరి దాడులను నిరోధించడానికి ప్రయత్నిస్తుండగా.. ఇజ్రాయెల్ వార్ క్యాబినెట్, దాని ప్రతీకార చర్య గురించి మాట్లాడుతూ, మా



సొంత మార్గంలో, మేము ఎంచుకున్న సమయంలో చర్య తీసుకుంటామని చెప్పింది. రెండు దేశాల మధ్య నెలకొన్న యుద్ధ వాతావరణం ప్రపంచ మార్కెట్‌పై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ టెన్షన్ కారణంగా సోమవారం భారత స్టాక్ మార్కెట్‌లో భారీ క్షీణత కనిపిస్తోంది. బంగారం, వెండి ధరలు కూడా భారీగా పెరిగాయి. అదే సమయంలో భారత ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతున్న చమురు ధరలు భారీగా పెరిగే అవకాశం ఉంది.

రెండు వారాల క్రితం సిరియా రాజధాని డమాస్కస్‌లోని ఇరాన్

## నౌకను స్వాధీనం చేసుకున్న ఇరాన్ ఆ17 మంది భారతీయు సిబ్బందికి కాస్త ఊరట

న్యూ ఢిల్లీ మన జనప్రగతి ఏప్రిల్ 15:- ఇజ్రాయెల్‌పై ఇరాన్ దాడి తర్వాత ప్రపంచవ్యాప్తంగా తీవ్ర అస్థిరత నెలకొంది. ఈ దాడి మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతను పెంచింది. అటువంటి పరిస్థితిలో, ఇరాన్ స్వాధీనం చేసుకున్న ఇజ్రాయెల్ నౌకలో ఉన్న 17 మంది భారతీయుల భద్రత గురించి భారత ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. ఇప్పుడు భారత ప్రభుత్వ ప్రతినిధులతో ఈ భారతీయుల భేటీకి ఇరాన్ ప్రభుత్వం అనుమతి ఇచ్చినట్లు వార్తలు



వస్తున్నాయి.గత శనివారం హర్మూజ్ జలసంధి సమీపంలో ఇజ్రాయెల్‌లోని ధనవంతుడికి చెందిన వాణిజ్య నౌక ఎంఎస్‌సీ ఏరిస్‌ను ఇరాన్‌కు చెందిన ఐఆర్‌జీసీ దళం హెలికాప్టర్లతో వెంబడించి తమ ఆధీనంలోకి తీసుకొంది. నౌకలో మొత్తం 25 మంది సిబ్బంది ఉండగా.. వారిలో 17 మంది భారతీయులే కావడం గమనార్హం. ఈ క్రమంలోనే వారిని రక్షించేందుకు మన విదేశాంగ

## కోట హాస్టల్‌లో భారీ అగ్నిప్రమాదం

రాజస్థాన్ మన జనప్రగతి ఏప్రిల్ 15:- రాజస్థాన్ లోని కోటాలో బాలుర హాస్టల్ భవనం ఆదర్శ్ రెసిడెన్సీలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో 8 మంది విద్యార్థులు గాయపడ్డారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయని ప్రాథమిక నివేదికలు సూచిస్తున్నాయని పోలీసులు తెలిపారు. లక్ష్మణ్ విహార్‌లోని ఆదర్శ్ రెసిడెన్సీ హాస్టల్‌లో జరిగిన సంఘటనను గమనించిన కోట జిల్లా యంత్రాంగం.. భద్రతా చర్యలను పాటించకపోవడం, అగ్నిమాపక ఎన్‌ఓసి (నో-



అబ్జెక్షన్ సర్టిఫికేట్) లేకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని గుర్తించింది. అగ్నిప్రమాదానికి సంబంధించిన హాస్టల్‌కు సీలు వేయాలని జిల్లా యంత్రాంగం ఆదేశించిందని కోట మున్సిపల్ కార్పొరేషన్ అధికారి రాకేష్ వ్యాస్ తెలిపారు. కోట-సౌత్, కోటా-నార్త్‌లోని దాదాపు 2,200 హాస్టళ్లకు ఇప్పటికే ఫైర్ సేఫ్టీ మార్గదర్శకాలను పాటించనందుకు నోటీసులు అందాయని, ఈ హాస్టళ్లపై త్వరలో చర్యలు

## రాహుల్ గాంధీ హెలికాప్టర్‌లో ఎన్నికల అధికారుల తనిఖీలు

చెన్నై మన జనప్రగతి ఏప్రిల్ 15:- లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అధికారులు ముమ్మర తనిఖీలు చేపడుతున్నారు. ముఖ్యంగా సరిహద్దుల్లో తనిఖీలను పెంచారు. తాజాగా కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ ప్రయాణిస్తున్న హెలికాప్టర్‌లో సోమవారం ఎన్నికల అధికారులు తనిఖీలు నిర్వహించారు.

తమిళనాడులోని నీలగిరిలో అధికారులు తనిఖీలు చేపట్టారు. హెలికాప్టర్ ఇక్కడ ల్యాండ్ అయిన తర్వాత ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు సోదాలు నిర్వహించారని పోలీసులు తెలిపారు.

నీలగిరి లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేస్తున్న డీఎంకే అభ్యర్థి ఎ.రాజాకు మద్దతుగా రాహుల్ గాంధీ సోమవారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఉదయం హెలికాప్టర్ నీలగిరిలో ల్యాండ్ కాగా.. ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు సోదాలు చేపట్టారు. దాదాపు 10 నిమిషాల పాటు ఈ తనిఖీలు జరిగాయి. ఈ సోదాల్లో ఎలాంటి నగదు, వస్తువులు లభించలేదని అధికారులు వెల్లడించారు.అనంతరం రాహుల్ గాంధీ ప్రచారం ముగించుకుని తన పార్లమెంటరీ నియోజకవర్గం కేరళలోని వయనాడ్‌కు వెళ్లారు. అక్కడ బహిరంగ సభతో సహా ప్రచార కార్యకలాపాల్లో పాల్గొన్నారు. వయనాడ్ నియోజకవర్గానికి ఏప్రిల్ 26న పోలింగ్ జరగనుంది. వయనాడ్ నుంచి రెండోసారి పోటీలో ఉన్న ఆయన ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్నారు

## మరోసారి అధికారంలోకి వస్తున్నాం సీఎం జగన్

విజయవాడ మన జనప్రగతి ఏప్రిల్ 15:- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై దాడి ఘటన సంగతి తెలిసిందే విజయవాడలో ఆయనపై రాయితో దాడి చేయగా తలకు గాయమైంది ఆదివారం విశ్రాంతి అనంతరం మేమంతా సిద్ధం బస్సు యాత్ర ప్రారంభమైంది అయితే ఈ దాడి ఘటనపై సీఎం స్పందించారు ప్రజల ఆశీర్వాదం వల్లే తాను దాడి నుంచి తప్పించుకోగలిగానని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు సోమవారం ఉదయం కేసరపల్లి నుంచి మేమంతా సిద్ధం యాత్రను ప్రారంభించారరు అయితే యాత్ర ప్రారంభానికి



మన
జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
16 -04-2024

# ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు!



బలమైన, స్థిరమైన ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం అనేది ప్రజల ముందు ఉన్న తక్షణ కర్తవ్యం. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా దేశాన్ని ఆర్థికంగా మరింత దృఢంగా మార్చే ప్రభుత్వం అవసరం. ప్రపంచ సవాళ్లను ఎదుర్కొంటూ.. 'విక్షిత్ భారత్' దిశగా అడుగులు వేయాల్సిన అవసరం ఉంది" అని ప్రధాని మోదీ చెప్పుకొచ్చారు. ఇక ప్రస్తుతం ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తత నేపథ్యంలో అక్కడ ఉంటున్న భారతీయులను స్వదేశానికి తరలించేందుకు కేంద్రం చర్యలు చేపడుతోంది. గతేడాది అక్టోబర్‌లో ఇజ్రాయెల్, హమాస్ మధ్య దాడులు జరిగిన సమయంలో కూడా భారత ప్రభుత్వం ఇజ్రాయెల్‌లోని మన వారిని స్వదేశానికి తీసుకురావడానికి ఆపరేషన్ అజయ్ చేపట్టింది. తద్వారా 1,309 మంది భారత పౌరులు, 14 మంది ఓసీఐ కార్డుదారులు, 20 మంది నేపాలీలను తరలించడం జరిగింది. అలాగే రష్యా, ఉక్రెయిన్ మధ్య వార్ సమయంలో మోదీ ప్రభుత్వం ఆపరేషన్ గంగా ద్వారా 25వేల మంది భారతీయులను స్వదేశానికి తీసుకువచ్చింది.

# అరవింద్ కేజ్రీవాల్‌కు దక్కని ఊరట



జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం తీహార్ జైలులో ఉన్న కేజ్రీవాల్‌కు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ కూడా సోమవారంతో ముగియనుంది. సుప్రీం కోర్టులో ఢిల్లీ ముఖ్యమంత్రి తరఫు సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ మాట్లాడుతూ.. కేజ్రీవాల్‌ను అరెస్టు చేయడం, రిమాండ్ చేయడం కేవలం సహ నిందితుల పరస్పర విరుద్ధమైన ప్రకటనల ఆధారంగానే జరిగిందన్నారు. ఈ సహ నిందితులు ఇప్పుడు ప్రభుత్వ సాక్షులుగా మారారని అన్నారు ఇదిలా ఉండగా.. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అందించిన వివరాల ప్రకారం, ఏప్రిల్ 9న కేజ్రీవాల్ పిటిషన్‌ను కొట్టివేస్తూ, ఢిల్లీ హైకోర్టు ఆయన నేరాల ద్వారా వచ్చిన ఆదాయాన్ని ఉపయోగించడంలో చురుకుగా పాల్గొన్నాడని పేర్కొంది. ఇప్పుడు రద్దు చేసిన మద్యం పాలసీని రూపొందించడంలో వ్యక్తిగత సామర్థ్యంతో పాటు కిక్‌బ్యాక్‌లు డిమాండ్ చేయడంలోనూ, ఆప్ జాతీయ కన్వీనర్‌గా ఈ కుంభకోణానికి సంబంధించిన కార్యకలాపాల్లో పాల్గొన్నారని కోర్టు పేర్కొంది. సోమవారం పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ తీహార్ జైలులో కేజ్రీవాల్‌ను కలవనున్నారు.

# నౌకను స్వాధీనం చేసుకున్న ఇరాన్

మంత్రి ఎస్. జైశంకర్ ఆదివారం ఇరాన్ విదేశాంగశాఖ మంత్రి హొస్సేన్ అమీర్ అబ్దుల్లాహియాన్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన 17 మంది భారతీయ పౌరుల విడుదల అంశాన్ని లేవనెత్తారు. ఫోన్ సంభాషణ సందర్భంగా, జైశంకర్ ఇరాన్ ఇజ్రాయెల్ మధ్య పెరుగుతున్న శత్రుత్వానికి సంబంధించి ఉద్రిక్తతను నివారించాలని, సంయమనం పాటించాలని దౌత్య మార్గానికి తిరిగిరావాలని పిలుపునిచ్చారు ఈ పరిణామాల వేళ ఇరాన్ విదేశాంగమంత్రిత్వ శాఖ కీలకప్రకటన చేసింది. ఇరాన్ విదేశాంగ మంత్రి హొస్సేన్ అమీర్-అబ్దుల్లాహియాన్ మాట్లాడుతూ.. ఎంఎస్‌సీ ఏరీస్ షిప్‌లో భారతీయులను కలవడానికి టెహ్రాన్ త్వరలో భారతప్రభుత్వ అధికారులను అనుమతిస్తుందని చెప్పారు. తమ ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న ఓడ వివరాలను సేకరిస్తున్నట్లు ఇరాన్ విదేశాంగ మంత్రి చెప్పారు. 17 మంది భారతీయులతో భారత ప్రభుత్వ ప్రతినిధుల సమావేశం గురించి సమాచారం త్వరలో అందించబడుతుంది.అర్ధరాత్రి ఇజ్రాయెల్‌పై ఇరాన్ దాడి ఇరాన్ ఏప్రిల్ 13 అర్ధరాత్రి ఇజ్రాయెల్‌పై క్షిపణి, డ్రోన్ దాడులను ప్రారంభించింది. ఇరాన్ ఇజ్రాయెల్‌పై 300 కంటే ఎక్కువ రకాల డ్రోన్ దాడులను ప్రారంభించింది, ఇందులో కిల్లర్ డ్రోన్‌లు నుండి బాలిస్టిక్ క్షిపణులు, క్రూయిజ్ క్షిపణులు ఉన్నాయి. ఇజ్రాయెల్ సైన్యం వాయు రక్షణ వ్యవస్థను వెంటనే అలర్ట్ చేసింది. ఇరాన్ నేరుగా ఇజ్రాయెల్‌పై దాడి చేసిందని ఇజ్రాయెల్ ఆర్మీ ఐడీఎఫ్ అధికార ప్రతినిధి రియర్ అడ్మిరల్ డేనియల్ హగారి తెలిపారు. యారో ఏరియల్ డిఫెన్స్ సిస్టమ్ ద్వారా ఇజ్రాయెల్ ఈ క్షిపణులను చాలా వరకు కూల్చివేసింది.




ఇరాన్ వైమానిక దాడులను 99 శాతం ఇజ్రాయెల్ భగ్నం చేసిందని చెప్పారు. ఈ దాడి తర్వాత అమెరికా, బ్రిటన్ సహా పలుదేశాలు ఇజ్రాయెల్‌కు సాయం చేసేందుకు ముందుకు వచ్చాయి. ఇజ్రాయెల్‌పై విచక్షణారహితంగా దాడి చేయడం ద్వారా, ఇజ్రాయెల్ నిరంతర నేరాలకు ఇది శిక్ష అని ఇరాన్ నిర్మొహమాటంగా చెప్పింది. ఈ మేరకు ఇరాన్ సైన్యం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ దాడికి ఆపరేషన్ ట్రూ ప్రామిస్ అని పేరు పెట్టింది. 'ఆపరేషన్ ట్రూ ప్రామిస్' అనే కోడ్‌నేమ్‌ను ఇచ్చామని, తద్వారా తాము ఏది చెబితే అది అనుసరిస్తామని తన స్నేహితులు, శత్రువులకు తెలియజేయగలదని ఇరాన్ పేర్కొంది ఇరాన్ ఇజ్రాయెల్‌పై ఎందుకు దాడి చేసింది?ఏప్రిల్ 1న సిరియాలోని ఇరాన్ కాన్సులేట్‌పై దాడి జరిగింది. ఈ దాడిలో, ఇరాన్ టాప్ కమాండర్‌తో సహా చాలా మంది సైనిక అధికారులు మరణించారని పేర్కొన్నారు. ఈ దాడికి ఇజ్రాయెల్ కారణమని ఇరాన్ ఆరోపించింది.

# చమురు సంక్షోభం మొదలవుతుందా

రాయబార కార్యాలయంపై ఇజ్రాయెల్ దాడి చేయడంతో చమురు ధరల పెరుగుదల ప్రారంభమైంది. ఏప్రిల్ 1న జరిగిన దాడిలో ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ సీనియర్ కమాండర్, అతని ఇద్దరు సహాయకులు మరణించారు. అప్పటి నుండి ఇజ్రాయెల్‌పై ఇరాన్ దాడి చేస్తుందనే భయాలు ఉన్నాయి, దీని కారణంగా చమురు ధరలు పెరిగాయి. ఏప్రిల్ 12న ఇరాన్ దాడికి ముందు, చమురు ధరలు 1% పెరిగాయి. ముడి చమురు అంతర్జాతీయ బెంచ్‌మార్క్ అయిన బ్రెంట్ క్రూడ్ బ్యారెల్‌కు 90.45కి చేరుకుంది. రెండు దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొనడం వల్ల సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందనే భయం చమురు మార్కెట్‌లో ఉన్నందున ఈ ఉప్పెన వచ్చింది. అయితే, ఇరాన్ దాడి తర్వాత, చమురు ధరలలో స్వల్ప తగ్గుదల కనిపిస్తోంది.చమురు ధరలు బ్యారెల్‌కు 130 డాలర్లకు చేరుకోవచ్చు..



అక్టోబరు 7, 2023న ఇజ్రాయెల్‌పై హమాస్ దాడి తర్వాత గాజాపై ఇజ్రాయెల్ దాడి ప్రారంభమైంది, అదే సమయంలో ఇజ్రాయెల్, ఇరాన్‌ల మధ్య యుద్ధ స్థాయి పెరుగుతుందని, యుద్ధం చెలరేగుతుందనే భయం నిరంతరం ఉంది. ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధానికి అవకాశం ఉన్న దృష్ట్యా, ముడి చమురు ధరలు 6 నెలల గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. ఇదిలావుండగా, చమురు ఉత్పత్తి దేశాలైన ఒపెక్ కూడా చమురు మార్కెట్ స్థిరంగా ఉండటానికి రోజుకు 22 లక్షల బ్యారెళ్ల చమురు ఉత్పత్తిలో కోత విధిస్తున్నట్లు ఇటీవల ప్రకటించింది.ఇరాన్ దాడి తర్వాత ప్రతీకారంగా ఇజ్రాయెల్ ఇరాన్‌పై దాడి చేస్తే, బ్రెంట్ క్రూడ్ ధరలు బ్యారెల్‌కు 100 డాలర్ల కంటే ఎక్కువ పెరిగే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇరాన్ ప్రపంచంలోని ఏడవ అతిపెద్ద చమురు ఉత్పత్తి దేశం, ఒపెక్‌లో మూడవ అతిపెద్ద చమురు ఉత్పత్తిదారు. యూఎస్ వ్యాపార వార్తల వెబ్‌సైట్ రాపిడాన్ ఎనర్జీ ఛైర్మన్, మాజీ సీనియర్ ఎనర్జీ అధికారి బాబ్ మెక్‌నాలీ %జచీదీజ%తో మాట్లాడుతూ.. ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య పెరిగిన ఉద్రిక్తతలు ముడి చమురు ధరలకు కీలకమైన వాణిజ్య మార్గం అయిన హోర్ముజ్‌లో సమస్యలను సృష్టిస్తే ముడిచమురు ధర బ్యారెల్‌కు120 డాలర్ల నుంచి 130 డాలర్ల వరకు పెరగొచ్చని తెలిపారు. ప్రపంచంలోని మొత్తం చమురు సరఫరాలో 20శాతం ఒమన్, ఇరాన్ మధ్య ఉన్న హోర్ముజ్ జలసంధి గుండా వెళుతుంది. ఒపెక్ సభ్యదేశాలు సౌదీ అరేబియా, ఇరాన్, యూఏఈ, కువైట్, ఇరాక్ తమ చమురులో ఎక్కువ భాగం హోర్ముజ్ జలసంధి ద్వారా పంపుతాయి. శనివారం ఇక్కడి నుంచి ఇజ్రాయెల్‌కు చెందిన వాణిజ్య నౌకను ఇరాన్ స్వాధీనం చేసుకుంది. భారత్‌పై ఇజ్రాయెల్-ఇరాన్ ఉద్రిక్తతల ప్రభావం భారతదేశం ముడి చమురు యొక్క ప్రధాన దిగుమతిదారు, కాబట్టి ధరలలో ఏదైనా పెరుగుదల నేరుగా దేశం యొక్క ద్రవ్య లోటు, ద్రవ్యోల్బణాన్ని పెంచుతుంది. చమురు ధరలలో పెరుగుదల ఉంటే, అది కరెంట్ ఖాతా లోటును ప్రభావితం చేస్తుంది. కరెంట్ ఖాతా లోటు కూడా పెరుగుతుంది. దిగుమతి చేసుకున్న వస్తువుల ధర ఎగుమతి చేసిన వస్తువుల ధరను మించిపోయినప్పుడు ఇది పెరుగుతుంది. విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, ముడి చమురు బ్యారెల్‌కు 10 డాలర్ల కంటే ఎక్కువ పెరుగుదల ఉంటే, అప్పుడు కరెంట్ ఖాతా లోటు 40-50 బేసిస్ పాయింట్లు పెరగవచ్చు. ఒక దేశం యొక్క కరెంట్ ఖాతా లోటు ఎక్కువగా ఉంటే, పెట్టుబడిదారుల విశ్వాసం తగ్గుతుంది. ఆ దేశ కరెన్సీ బలహీనపడవచ్చు. దీని కారణంగా దిగుమతులు ఖరీదైనవిగా మారతాయి. విదేశాల నుంచి దేశానికి ఖరీదైన వస్తువులు వచ్చినప్పుడు ద్రవ్యోల్బణం పెరగడం ఖాయమని, దీనివల్ల ప్రజల కొనుగోలు శక్తి తగ్గుతుందంటున్నారు నిపుణులు. అంటే చమురు ధరలు పెరిగితే భారత్ ద్రవ్యోల్బణం పెరగడం ఖాయం.

# కోట హాస్టల్‌లో భారీ అగ్నిప్రమాదం

తీసుకుంటామని రాకేష్ వ్యాస్ తెలిపారు కున్హారి పోలీస్ స్టేషన్ పరిధిలోని ల్యాండ్‌మార్క్ సిటీ ప్రాంతంలో ఉదయం 6.15 గంటల ప్రాంతంలో ఈ ఘటన జరిగిందని కోట (సిటీ) సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అమృత దుహాన్ తెలిపారు. ప్రాథమిక విచారణ ప్రకారం, ఐదు అంతస్తుల హాస్టల్ భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్‌లో ఏర్పాటు చేసిన ఎలక్ట్రిక్ ట్రాన్స్‌ఫార్మర్‌లో షార్ట్ సర్క్యూట్ అగ్నిప్రమాదానికి దారితీసిందని, ఫోరెన్సిక్ బృందం ఖచ్చితమైన కారణాన్ని తెలుసుకోవడానికి ప్రయత్నిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



హాస్టల్ భవనంలోనే ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయడం ఆందోళన కలిగిస్తోందని రాకేష్ వ్యాస్ అన్నారు. ఈ ఘటన రాత్రిపూట ఎప్పుడైనా జరిగి ఉంటే విషాదకరమైన మలుపు తిరిగి ఉండేదని ఆయన అన్నారు ఈ ఘటనలో ఎనిమిది మంది విద్యార్థులు గాయపడ్డారు. వీరిలో ఆరుగురికి స్వల్ప కాలిన గాయాలతో మహారావ్ భీమ్ సింగ్ (ఎంబీఎస్) ఆసుపత్రిలో ప్రాథమిక వైద్య చికిత్స అందించినట్లు పోలీసులు తెలిపారు. కాలు ఫ్రాక్చర్ అయిన విద్యార్థి మరో 14 మందితో కలిసి మంటల నుంచి తప్పించుకునేందుకు భవనం మొదటి అంతస్తు నుంచి దూకినట్లు వారు తెలిపారు. ఉదయం 6.15 గంటల ప్రాంతంలో పెద్ద శబ్దం రావడంతో నిద్రలేచి తన గది నుంచి బయటకు వచ్చేసరికి ఎక్కడ చూసినా దట్టమైన పొగలు కమ్ముకున్నాయని చెప్పారు. మెట్ల నిండా పొగలు కమ్ముకోవడం, భవనం నుంచి బయటకు వేరే మార్గం లేకపోవడంతో విద్యార్థులు మొదటి అంతస్తు నుంచి దూకాలని నిర్ణయించుకున్నారని తెలిపారు. ఈ భవనంలో 75 గదులు ఉండగా అందులో 61 గదులు ఉన్నాయని పోలీసులు తెలిపారు. మంటలు చెలరేగడంతో, కొంతమంది విద్యార్థులు భవనం పైకప్పుపైకి ఎక్కారు. మరికొందరు గోడలు, కిటికీల ద్వారా క్రిందికి దిగడానికి ప్రయత్నించారు. మరికొందరు మొదటి అంతస్తు నుంచి దూకడంతో కాళ్లకు గాయాలు అయ్యాయని వారు తెలిపారు. రెండు అగ్నిమాపక యంత్రాలు ఘటనా స్థలానికి చేరుకుని గంట వ్యవధిలో మంటలను ఆర్పివేశాయని ఎస్పీ దుహాన్ తెలిపారు. మంటలు పై అంతస్తులకు వ్యాపించకముందే అదుపు చేశారు. విద్యార్థులందరినీ భవనం నుంచి రక్షించినట్లు కున్హారి పోలీస్ స్టేషన్‌లోని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అరవింద్ భరద్వాజ్ తెలిపారు. కోట జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, అగ్నిమాపక భద్రతా నిబంధనలను పాటించనందుకు హాస్టల్‌ను సీలు చేసినట్లు అగ్నిమాపక అధికారి వ్యాస్ తెలిపారు.కోట హాస్టల్‌లో భారీ అగ్నిప్రమాదం

# హమాస్ కాల్పుల విరమణ ప్రతిపాదన

విధించింది. ఈ షరతు ఏంటంటే..గాజాలో అన్ని పోరాటాలను ఆపివేసి, ఆరు వారాల పాటు పట్టణ ప్రాంతాల నుండి వైదొలిగి, స్థానభ్రంశం చెందిన పాలస్తీనియన్లను ఉత్తరం వైపుకు తిరిగి రావడానికి అనుమతించింది.ఆరు వారాల గడువు ముగిసిన తర్వాత మాత్రమే ఎవరైనా బందీలను విడుదల చేస్తారని పేర్కొంది. బందీలను గుర్తించడానికి, వారు ఏ స్థితిలో ఉన్నారో తెలుసుకోవడానికి ఆగిపోయిన శత్రుత్వాల వారాలను ఉపయోగిస్తామని పేర్కొంది. ప్రతి ఇజ్రాయెల్ పౌరుడి కోసం 30 మంది పాలస్తీనా ఖైదీలను విడుదల చేయాలని టెర్రర్ గ్రూప్ ముసాయిదా పిలుపునిచ్చింది, ఇది నవంబర్‌లో వారం రోజుల కాల్పుల విరమణలో 3:1 నిష్పత్తి కంటే చాలా ఎక్కువ. పట్టుబడిన ప్రతి సైనికుడి కోసం, 50 మంది పాలస్తీనా ఖైదీలను విడుదల చేయాలని, వారిలో 30 మంది జీవిత ఖైదులను అనుభవిస్తున్నారని కూడా డిమాండ్ చేసింది. టైమ్స్ ఆఫ్ ఇజ్రాయెల్ ప్రకారం, ఇజ్రాయెల్ గతంలో ఇలాంటి డిమాండ్లను 'భ్రాంతి'గా తిరస్కరించింది. హమాస్ పాలస్తీనా ఖైదీల సంఖ్యను తగ్గించాలని డిమాండ్ చేసింది, అలాగే వారి నేరాల తీవ్రతను తగ్గించాలని హమాస్ డిమాండ్ చేసిందని నివేదించింది.ఇరాన్‌పై ఇజ్రాయెల్ ప్రతీకార దాడిని వాషింగ్టన్ వ్యతిరేకిస్తుందని అమెరికా అధ్యక్షుడు జో బిడెన్ ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో స్పష్టంగా చెప్పారని అమెరికా అధికారులను ఉటంకిస్తూ సీఎన్ఎన్ పేర్కొంది.ఇరాన్ దాడిని అడ్డుకోవడానికి ఇజ్రాయెల్, అమెరికా, ఇతర దేశాలు సంయుక్తంగా చేస్తున్న ప్రయత్నాలను మెచ్చుకుంటూ, "మీరు గెలిచారు, దయచేసి అంగీకరించండి" అని బైడెన్ పేర్కొన్నట్లు అమెరికన్ న్యూస్ పోర్టల్ ఆక్సియోస్ ఒక సీనియర్ వైట్ హౌస్ అధికారి తెలిపారని వెల్లడించింది.



మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి...
తెలుగు దినపత్రిక
16 -04-2024

# వైకాపా లో క్రాస్ ఓటింగ్ భయం

## అన్నా చెల్లెళ్ల ఓట్లు పంచుకుంటే అవినాష్ పరిస్థితి ఏమిటి

### ప్రశ్నార్థకంగా అవినాష్ రెడ్డి ఓటు బ్యాంకు

### ఆందోళన అవినాష్ రెడ్డి అభిమానులు

పులివెందుల మన జనప్రగతి ఏప్రిల్13:– వైకాపా లో క్రాస్ ఓటింగ్ భయం పట్టుకుందని స్థానికులు చర్చించుకుంటున్నారు జరగబోయే ఎన్నికలలో అన్నా చెల్లెళ్ల ఓట్లు పంచుకుంటే అవినాష్ పరిస్థితి ఏమిటి అని మరికొందరు చెప్పించుకుంటున్నారు ఇక ప్రశ్నార్థకంగా అవినాష్ రెడ్డి ఓటు బ్యాంకు లో ఆందోళన మొదలైంది అంతే కాకుండా ఎన్ డి ఏ కూటమిలో ఓట్లు కూడా క్రాస్ వోటింగ్ జరిగిన అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి అని విశ్లేషకులు చర్చించుకుంటున్నారు అసలు విషయానికి వస్తే పార్లమెంటు సభ్యులుగా ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా అనేకమందికి ఆత్మీయుడుగా అందరికీ పరిచయంగా ప్రజల్లో పొందుకుంటున్నారు వచ్చే ఎలక్షన్లో అవినాష్ రెడ్డికి తిరుగు ఉండదని ఎంతో దృఢంగా ఉన్న అభిమానులకు కూడా ఈసారి భయాందోళన ఎదురయింది ఎందుకంటే కాంగ్రెస్ పార్టీ తరపున వైయస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తె వైయస్ జగన్మోహన్ రెడ్డి సోదరి వైయస్ షర్మిల రెడ్డి కడప పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగడం అందులో ప్రధానంగా వైయస్ వివేకానంద రెడ్డి హత్యపై వస్తున్న ఆరోపణలను ఆయుధంగా చేసుకొని ప్రజల వద్దకు వెళుతున్నారు వైయస్ షర్మిలారెడ్డి తో పాటు వైయస్ వివేకానంద రెడ్డి కుమార్తె వైఎస్ సునీత రెడ్డి కూడా ప్రత్యక్షంగా రాజకీయాల్లో పాల్గొంటూ షర్మిల చేదోడు ఉంటూ జిల్లా వ్యాప్తంగా వైయస్ అవినాష్ రెడ్డికి ఎదురుగా ప్రత్యక్షంగా మాట్లాడుతూ తన తండ్రి చంపిన వారికి ఓటు వేస్తారా ఆ కేసు వెతికి బయటికి తీసే నిజాయితీగల షర్మిలా రెడ్డికి ఓటు వేస్తారని సునీత రెడ్డి పిలుపునివ్వడం జరుగుతుంది అదేవిధంగా షర్మిలారెడ్డి అయితే చిన్నాన చంపిన వ్యక్తులకే జగనన్న టికెట్ ఇవ్వడంతోనే నేను ఎన్నికల బరిలో నిలబడుతున్నాను కావున న్యాయానికి ఓటు వేస్తారా అన్యాయానికి ఓటు వేస్తారా అంటూ ప్రజలను అడుగుతూ రాజశేఖర్ రెడ్డి బిడ్డగా మిమ్మల్ని బ్రతిమాలుకుంటున్నాను వచ్చే ఎన్నికలలో అమూల్యమైన ఓటు కాంగ్రెస్ పార్టీకి వేస్తే నేను ఈ విషయంపై మరియు ఈ ప్రాంత ప్రజల కష్ట నష్టాలు గురించి ఢిల్లీలో నా వాదన వినిపిస్తానని ముక్తకంఠంతో చెప్తుంది ఇటీవల రోజుల్లో కడప జయరాజు గార్డెన్లో వైయస్ వివేకానంద రెడ్డి వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కాంగ్రెస్ టిడిపి బిజెపి తోపాటు సిపిఎం సిపిఐ తదితర నాయకులు కూడా హాజరయ్యి పరోక్షంగా సునీత రెడ్డి మరియు షర్మిల కు మద్దతు ప్రకటించడం జరిగింది. దీంతో కడప జిల్లాలోని వైయస్ వివేకానంద రెడ్డి ఓటు బ్యాంకుగా పిలుచుకునే బద్వేల్ పోరుమామిళ్ల కలసపాడు బ్రహ్మంగారిమఠం జమ్మలమడుగు ప్రొద్దుటూరు వీరపనేనిపల్లి పులివెందుల నియోజకవర్గం కొన్ని మండలాలలో ఈ ప్రభావం చూపుతుందని అంతేకాకుండా అన్నకు ఒక ఓటు చెల్లికి ఒక ఓటు అంటూ ప్రజల్లో ఈ ఆలోచన కలిగితే నష్టపోయేది వైయస్ అవినాష్ రెడ్డి అని మరికొందరు చర్చించుకుంటున్నారు సాధారణంగా అయితే వైయస్ అవినాష్ రెడ్డిని ఎదుర్కోవాలంటే చిన్న విషయం ఏమి కాదు కానీ ఒకపక్క సెంటిమెంటు మరోపక్క క్రాస్ ఓటింగ్ జరుగుతే పరిస్థితి ఏమిటని మరికొందరు చర్చించుకుంటున్నారు ఇప్పటికే అక్కా చెల్లెలు కడప జిల్లా వ్యాప్తంగా ప్రచారాలు చేస్తూ ప్రధానంగా వైయస్ అవినాష్ రెడ్డి పై హత్య ఆరోపణలు చేస్తూ ముందుకు వెళ్తున్నారు దీనికి తోడు మరికొన్ని ప్రాంతాలలో కూటమి అభ్యర్థులు ఒక ఓటు మా అభ్యర్థులకు వేసి మరో ఓటు షర్మిలా రెడ్డికే వెయ్యండి అని చెప్పినట్లు కూడా సమాచారం ఇదే జరిగితే ఒకపక్క టిడిపి బిజెపి కూటమి అభ్యర్థుల ఓట్లు మరోపక్క వైయస్ కుటుంబానికి దగ్గరగా ఉన్న ఓట్లు కూడా క్రాస్ ఓటింగ్ 100% జరుగుతాదని మరికొందరు చర్చించుకుంటున్నారు ఇదే జరిగితే ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డికి ఇబ్బందులు ఎదురవుతాయని మరికొందరు చర్చించుకుంటున్నారు కానీ వీటికి ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి సమాధానమిస్తూ నేను ఏ తప్పు చేయలేదు ఆ భగవంతుడు చూస్తున్నాడు నాకు ప్రజల ఆశీస్సులు ఉన్నాయి ఎవరు ఎన్ని కుట్రలు చేసినా చివరికి న్యాయమే గెలుస్తుందని ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి చెప్తున్నారు కానీ ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డిని ఓడించాలని సంకల్పంతోనే కూటమి మరియు కాంగ్రెస్ తోపాటు మిత్రపక్షాలన్నీ పనిచేస్తున్నాయని మరికొందరు చర్చించుకుంటున్నారు షర్మిల రెడ్డి కూడా ఎంపీ అభ్యర్థిగా వైఎస్ అవినాష్ రెడ్డి మారుస్తారని ప్రచారం చేయడం కూడా ఆయన అభిమానులు ఆందోళన మొదలైంది అందరూ కలిస్తే కొద్ది మేరకైనా ఓట్ల ప్రభావం చూపుతుందని అంతేకాకుండా వైయస్ రాజశేఖర్ రెడ్డి పై ఉన్న అభిమానం ఇక్కడ పనిచేస్తుందని ఇద్దరూ వైయస్ బిడ్డలే కాబట్టి ఒక ఓటు జగన్మోహన్ రెడ్డికి మరొక ఓటు షర్మిలారెడ్డికి వేస్తారు ఇది తప్పకుండా జరుగుతుందని మరికొందరు చర్చించుకుంటున్నారు ఎందుకంటే ఇద్దరు మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి బిడ్డలు కాబట్టి జిల్లా వ్యాప్తంగా క్రాస్ ఓటింగ్ జరుగుతాదని మరికొందరు ఈ విషయంపై చర్చించుకుంటున్నారు అదేవిధంగా శుక్రవారం వైయస్ షర్మిలా రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో భాగంగా నేను మీ ఆడబిడ్డను కొంగు చాపి అడుగుతున్నాను మీ ఆడబిడ్డలు దీవించండి మీ ఇంట్లో ఒక ఆడపిల్లగా నన్ను భావించి జరగబోయే ఎన్నికలలో మీ అమూల్యమైన ఓటు మీ ఆడబిడ్డ అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యసించారు ఏది ఏమైనాపటికి జరగబోయే ఎన్నికలలో ఫలితాలు ఎలా ఉంటాయో వేచి చూడాల్సిందే









# బైజూస్‌లో మరో కీలక పరిణామం

### సీఈఓ రాజీనామా

బెంగుళూర్ మన జనప్రగతి ఏప్రిల్ 15:– ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రముఖ ఎడ్ టెక్ కంపెనీ బైజూస్‌లో సంక్షోభం మరింత ముదిరినట్లు కనిపిస్తోంది. తాజాగా మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. బైజూస్ కంపెనీ భారతీయ విభాగం చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సీఈఓ అర్జున్ మోహన్ సోమవారం రాజీనామా చేశారు. బాధ్యతలు చేపట్టిన ఆరు నెలల కాలంలోనే వైదొలగడం గమనార్హం. అర్జున్ మోహన్ రాజీనామా చేసిన క్రమంలో సంస్థ రోజు వారీ కార్యకలాపాలను ఆ కంపెనీ వ్యవస్థాపకుడు బైజూ రవీంద్రన్ పర్యవేక్షిస్తారని కంపెనీ తెలిపింది.బైజూ రవీంద్రన్ క్యాట్ కోచింగ్ ఇస్తున్న సమయంలో అర్జున్ మోహన్ ఆయనకు స్టూడెంట్‌గా ఉన్నారు. ఆయన సీఈఓ బాధ్యతలు చేపట్టి ఆరు నెలలు అవుతోంది. సంస్థ పునర్ వ్యవస్థీకరణ కీలక దశలో ఉన్న ఈ తరుణంలో అర్జున్ మోహన్ రాజీనామా చేయడం గమనార్హం. రాజీనామా చేసినప్పటికీ సంస్థకు సలహాదారుడిగా కొనసాగుతారని సమాచారం. రవీంద్రన్‌కు అర్జున్ అత్యంత నమ్మకస్తుడిగా పేరుంది. మరోవైపు.. సీఈఓగా అర్జున్ మోహన్ బాధ్యతలు చేపట్టిన తర్వాత సంస్థలో కీలక మార్పులు చేశారు. పెద్ద ఎత్తున ఉద్యోగుల తొలగింపులు చేపట్టారు. మిగిలిన వారికి వర్క్ ఫ్రమ్ హోమ్ అవకాశం కల్పించారు. దేశవ్యాప్తంగా తమ కార్యాలయాలను మూసివేశారు. అనుబంధ సంస్థ ఆకాశ్ కార్యకలాపాల పర్యవేక్షణ బాధ్యతలు చేపట్టారు. తొలుత బైజూ చీఫ్ బిజినెస్ ఆఫీసర్‌గా పని చేశారు అర్జున్ మోహన్. ఆ తర్వాత రెండేళ్ల పాటు అప్ గ్రాడ్ ఇండియా సీఈఓగా వెళ్లారు. మళ్లీ గతేడాది సెప్టెంబర్ లో తిరిగి బైజూకు తిరిగివచ్చారు.మూడు విభాగాలుగా బైజూస్..ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న బైజూ కంపెనీని మూడు విభాగాలుగా వర్గీకరించనున్నట్లు కంపెనీ తెలిపింది. అందులో యాప్ అండ్ ఏఐ, టెస్ట్ ప్రిపరేషన్, ట్యూషన్ సెంటర్లుగా వర్గీకరిస్తున్నట్లు పేర్కొంది. ఇటీవలే ట్యూషన్ సెంటర్ల సంఖ్యను 250కి తగ్గించిన సంగతి తెలిసిందే. కొద్ది రోజులుగా ఆర్థిక కష్టాల్లో ఉన్న బైజూ ఉద్యోగుల వేతనాలు సైతం చెల్లించేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటోంది. కొన్నిసార్లు ఆలస్యంగా చెల్లిస్తున్నట్లు కంపెనీ ప్రకటనలు చేసిన సంగతి తెలిసిందే.

# మరోసారి అధికారంలోకి వస్తున్నాం సీఎం జగన్

ముందు కృష్ణా ఎన్టీఆర్ జిల్లా నేతలు సీఎం జగన్‌ను కలిశారు ఇలాంటి దాడులు మనల్ని ఆపలేవు అన్నారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ 'మనకు దేవుడి దయ, ప్రజల ఆశీర్వాదం ఉన్నాయి ధైర్యంగా అడుగులు ముందుకు వేద్దాం ఎవరూ అధైర్య పడాల్సిన అవసరం లేదు. ప్రజల ఆశీర్వాదం నుంచే దాడి నుంచి తప్పించుకున్నా మరోసారి అధికారంలోకి వస్తున్నాం ఎలాంటి దాడులు మనల్ని ఆపలేవు" అని సీఎం జగన్, పార్టీ నేతలకు ధైర్యం చెప్పారు' జగన్.మరోవైపు దాడి ఘటన తర్వాత సీఎం జగన్ భద్రతలో మార్పులు, చేర్పులు చేశారు. ప్రస్తుత భద్రతకు అదనంగా సెక్యూరిటీని ఏర్పాటు చేయగా బస్సు యాత్ర మార్గాల్లో డీఎస్పీలతో భద్రత కల్పిస్తారు ముఖ్యమంత్రి రూట్ మార్గాలను సెక్టార్లుగా విభజించి సెక్టార్కు ఒక డీఎస్పీ, ఇద్దరు సీఐలు, నలుగురు ఎస్సైలు సెక్యూరిటీ కల్పిస్తారు ఇకపై నిర్దేశించిన ప్రాంతాల్లోనే జగన్ రోడ్లు, సభలు ఉండనుండగా గజమాలలు, పువ్వులు విసరడంపై ఆంక్షలు అమల్లో ఉంటాయి. మరోవైపు సోమవారం మేమంతా సిద్ధం బస్సు యాత్ర ప్రారంభానికి ముందు ఆయన్ను పలువురు పార్టీ నేతలు కలిశారు.



తలకు ఉన్న గాయం తీవ్రత, ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు. సీఎం జగన్ నేతలతో నవ్వుతూ, చాలా సరదాగా మాట్లాడారు.మేమంతా సిద్ధం బస్సు యాత్రలో భాగంగా శనివారం విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో జగన్మోహన్ రెడ్డి రోడ్ షో నిర్వహించారు. ఈ క్రమంలో ఓ గులకరాయి వచ్చి ఆయన తలకు తగిలింది. కళ్లు పై భాగాన్న నుదిటికి గాయమైన విషయం తెలిసిందే. ఈ గాయం తర్వాత విజయవాడ సమీపంలోని కేసరపల్లిలోని నైట్ హాల్ట్‌కు చేరుకున్నారు. గాయం కారణంగా ఆదివారం యాత్రకు విరామం ఇచ్చారు. గాయం నుంచి కోలుకోవడంతో సోమవారం తిరిగి మేమంతా సిద్ధం బస్సు యాత్రను జగన్ ప్రారంభించారు.

# సీఎం జగన్?పై రాళ్ల దాడి కేసులో దర్యాప్తు ముమ్మరం

### రంగంలోకి 20 స్పెషల్ టీమ్స్

విజయవాడ మన జనప్రగతి ఏప్రిల్ 15:– సీఎం జగన్?పై రాళ్లతో దాడి చేసిన కేసులో విచారణ వేగవంతం చేశారు పోలీసులు. ఆసలు నిందితులను పట్టుకునేందుకు జల్లెడ పడుతున్నారు. దాడికి గల కారణాలపై లోతైన దర్యాప్తు కొనసాగుతోంది. ముఖ్యమంత్రి జగన్‌పై రాయితో దాడి చేసిన కేసులో నిందితులను పట్టుకునేందుకు విజయవాడ పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. నలుగురు అనుమానితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారిస్తున్నారు. ఎయిర్‌గన్నా? క్యాట్‌బాలా? అనే కోణంలో దర్యాప్తు సాగుతోంది. ఈ ఆయుధాలను వినియోగించే వారికోసం గాలిస్తున్నారు 15 రోజులుగా గంగానమ్మ గుడి దగ్గర సెల్‌టవర్ నుంచి వెళ్లిన కాల్స్‌ను పరిశీలిస్తున్నారు. ఆరు ప్రత్యేక బృందాలుగా ఏర్పడిన క్లూస్ టీమ్స్ దర్యాప్తు కొనసాగిస్తోంది. ఎస్పీ స్థాయి అధికారి నేతృత్వంలో సిట్ ఏర్పాటై.. ఆధారాలు సేకరిస్తోంది. ప్రత్యక్ష సాక్షుల నుంచి స్టేట్‌మెంట్స్ రికార్డు చేయిస్తున్న డీజీపీ.. కేసును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. అంత దూరం నుంచి జగన్‌కు తగిలేలా రాయి ఎలా విసిరారనే కోణంలో కూడా దర్యాప్తు సాగుతోంది. దాడి జరిగిన ప్రాంతంలో ఇన్‌కమింగ్, ఔట్‌గొయింగ్ కాల్స్‌ను పరిశీలిస్తున్నారు. ఒకే నెంబర్ నుంచి ఎక్కువ కాల్స్ వెళ్లినా, వచ్చినా వాటిపై ఆరా తీస్తున్నారు. ఇలా పలు కోణాల్లో దర్యాప్తు చేస్తున్న అధికారులు.. అతి త్వరగా ఈ కేసు నిందితులను పట్టుకోవాలని చూస్తున్నారు. సీఎం వాహనం?కు ఉన్న సీసీ టివి ఫుటేజ్?తో పాటు పోలీస్ వాహనాలకు ఉన్న సీసీ ఫుటేజ్?ను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.వాహనాలకు కెమెరాలు ఉన్నప్పటికీ ఫోకస్ లైట్స్?తో క్లియర్?గా వీడియోలు కనిపించడం లేదు. గంగాలమ్మా గుడి ఐసోలేషన్ లోకేషన్లో కాల్ డేటా డంప్, సాంకేతిక డేటా ఫిల్టర్ చేస్తున్నారు. ఈ కేస్ విచారణలో దాదాపు 20 టీమ్?లు పని చేస్తున్నాయి. అనుభవజ్ఞులైన డీసీపీ, ఏ డి సి పి, డిఎస్పి ర్యాంక్ అధికారులు రంగంలోకి దిగి అణువణువూ గాలిస్తున్నారు. నగరంలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్న వ్యక్తులను కూడా విచారిస్తున్నారు. ముఖ్యమంత్రి జగన్‌పై రాయితో దాడి చేసిన కేసులో నిందితులను పట్టుకునేందుకు విజయవాడ పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.






# మా మీద అవినాష్ రెడ్డి మీద ఆరోపణలు అవాస్తవం

### డా. చైతన్య

విజయవాడ మన జనప్రగతి ఏప్రిల్ 15:– కడపలో దేవిరెడ్డి శంకర్ రెడ్డి కుమారుడు డా. చైతన్య మీడియా సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గత నెల రోజులుగా మా మీద అవినాష్ రెడ్డి మీద ఆరోపణలు చేస్తున్నారు అవన్నీ అవాస్తవమని పేర్కొన్నారు మర్డర్ జరిగిన రోజు నుంచి కుట్ర జరుగుతోంది దస్తగిరి స్టేట్మెంట్ తప్ప మా మీద ఒక ఆధారం లేదు అని అన్నాను గూగుల్ టేకౌట్ లో కూడా ఆధారం లేదు అదేవిధంగా సునీత షర్మిల ఇద్దరు దస్తగిరి ఆరోపణలు కొనసాగిస్తున్నారు దస్తగిరి అప్రూవర్ గా మారడానికి పెద్ద కుట్ర జరిగింది అని తెలిపారు స్టేట్మెంట్ ఇచ్చిన తర్వాత దస్తగిరి ని అరెస్టు చేయలేదు అని ప్రశ్నించారు దస్తగిరి యాంటిసిప్రేట్ బెయిల్ కు సిబిఐ అడ్డు చెప్పలేదు అని మీడియాకు తెలియజేశారు సునీత కూడా దస్తగిరి బెయిల్ కు అడ్డుచెప్పలేదు సిబిఐ దస్తగిరి సునీత ముందే ఒప్పందం చేసుకున్నారు స్పష్టంగా తెలుస్తుంది అన్నారు దస్తగిరి స్టేట్మెంట్ లో అపద్దాలు ఉన్నాయి సిబిఐ ఆధారాలకు దస్తగిరి స్టేట్మెంట్ కు చాలా తేడాలు ఉన్నాయి లోపల ఉన్న ఎర్రగంగిరెడ్డి డోర్ తీస్తే లోపలికి వెళ్ళామని దస్తగిరి స్టేట్మెంట్ లో చెప్పాడు డోర్ పగులగొట్టి లోపలికి వెళ్ళినట్లు సిబిఐ సేకరించిన ఆధారాల్లో ఉంది అని అన్నాను చార్జిషీట్ పై సునీత ఎందుకు ఫిర్యాదు చేయలేదు అని ప్రశ్నించారు హత్య తర్వాత వివేకా ను దగ్గరగా ఉన్న వాళ్ళే చంపారు అని చంద్రబాబు చెప్పాడు.సిట్ మొదటి బృందం నివేదికలో కూడా అదే పేర్కొంది డోర్ లాక్ పగులగొట్టి లోపలికి వెళ్ళినట్లు ఆధారాలు ఇప్పటి వరకు చార్జిషీట్ లో పేర్కొనలేదు అలాగే వాచ్మెన్ రంగన్న స్టేట్మెంట్ కి దస్తగిరి స్టేట్మెంట్ కీ పొంతన లేదు అదేవిధంగా ఘటనా స్థలంలో వేల ముద్రలు ముద్దాయిలలో నిందితులలో ఒకరితో కూడా మ్యాచ్ కాలేదు ఎర్ర గంగిరెడ్డి ఘటనా స్థలంలో ఉన్నట్లు ఆధారాలు లేవు అని తెలిపారు బెంగుళూరు ల్యాండ్ సెటిల్మెంట్ డాక్యుమెంట్స్ కోసం వెతికినట్లు దస్తగిరి చెప్పాడు దస్తగిరి ఒక్కోసారి ఒకరకంగా స్టేట్మెంట్ ఇచ్చాడు ఎటువంటి ఆధారాలు లేకుండా సునీత ఆరోపణలు చేస్తున్నారు వివేకా రెండవ భార్యకు కొంత ఆస్తి రాయించాలని అనుకున్నట్లు షమీమ్ స్టేట్మెంట్ లో ఉంది అని అన్నాను వివేకా కూడా తన సన్నిహితులతో చెప్పినట్లు తెలుస్తోంది ఆస్తి పత్రాల విషయం బయటకు రాకుండా ఉండడానికి బెంగుళూరు సెటిల్మెంట్ డాక్యుమెంట్స్ బయటకు తెరపైకి తెచ్చారు అని అర్థమవుతుంద ని అన్నారు సిబిఐ అధికారులు తమ విచారణలో చేసిన తప్పులు ఒప్పుకొని నిర్దోషులను వెంటనే విడుదల చేయాలి డాక్టర్ చైతన్య రెడ్డి పేర్కొన్నారు



మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి...
తెలుగు దినపత్రిక
16 -04-2024

# వైసీపీతోనే పేదలకు సంక్షేమ పథకాలు

పులివెందుల మన జనప్రగతి ఏప్రిల్ 15:- వైసీపీ ప్రభుత్వంతోనే పేదలకు సంక్షేమ పథకాలు ఉంటాయని వైకాపా మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పులివెందుల పట్టణంలోని నారాయణ కాలేజ్ వద్ద సోమవారం మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి అయితేనే సంక్షేమ పథకాలనుతాయని లేకపోతే సంక్షేమ పథకాలు దూరం అవుతాయన్నారు.



కావున వైసిపి ఫ్యాన్ రాను గుర్తుకు ఓటు వేసి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని అసెంబ్లీ అభ్యర్థిగా, వైయస్ అవినాష్ రెడ్డిని లోక్ సభ అభ్యర్థిగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ హాఫీజ్, సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, కో ఆప్షన్ మెంబర్ చంద్రమౌళి, కౌన్సిలర్లు పార్నపల్లి కిషోర్, కోడి రమణ, మురళి, లక్ష్మీ భార్గవి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భర్త కోసం భార్య 20 కిలోమీటర్ల పాదయాత్ర

అనపర్తి మన జనప్రగతి ఏప్రిల్ 15:- ఏపీలో ఒకవైపు ఎన్నికలు సమీపిస్తున్నా మరోవైపు టికెట్ కోసం నేతలు అష్టకష్టాలు పడుతున్నారు ర్యాలీలు, నిరసన కార్యక్రమాలతో హెూరెత్తిస్తూ హైకమాండ్ కు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఏపీలోని తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మాజీ ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి కోసం భార్య మహాలక్ష్మి 20 కిలోమీటర్ల పాదయాత్ర చేసింది. తన భర్త రామకృష్ణారెడ్డికి టీడీపీ కూటమని నుండి అనపర్తి టిక్కెట్ ఇవ్వాలని, హైకమాండ్ దృష్టికి తీసుకెళ్లేందుకు రామకృష్ణారెడ్డి భార్య స్వగ్రామం రామవరం నుండి మహేంద్రవాడ, కొప్పవరం, కొమరిపాలెం, తోస్సిపూడి, పందలపాక, ఊలపల్లి మీదుగా బిక్కవోలు లక్ష్మీ గణపతి ఆలయానికి పాదయాత్ర చేశారు.పాదయాత్రగా బిక్కవోలు చేరుకుని లక్ష్మీ గణపతికి మొక్కు చెల్లించారు. రామకృష్ణారెడ్డి అభిమానులు కార్యకర్తలు%ౌ% టిడిపి అధిష్టానం అనపర్తి అభ్యర్థిత్వం రామకృష్ణారెడ్డికే అని సంకేతాలు రావడంతో కుటుంబ సభ్యులు ముమ్మరంగా ప్రచారం. ఇప్పటికే 12 రోజులు పాటు రామకృష్ణ రెడ్డి సహా కుటుంబ సభ్యులందరూ ఇంటింటా ప్రచారం చేశారు.



# అగ్ని ప్రమాదాల నివారణపై మాక్ డ్రిల్

పులివెందుల మన జన ప్రగతి ఏప్రిల్ 15:- అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా రెండో రోజు సోమవారం పులివెందుల పట్టణంలోని స్థానిక వైయస్సార్ సర్కిల్ నందు లీడింగ్ ఫైర్ మాన్ ఎల్. రామకృష్ణ ఆధ్వర్యంలో మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అగ్ని ప్రమాదాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు వారు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నపిల్లలకు అగ్గిపెట్టెలు, లైటర్లు, టపాకాయలు, ఇతర ఎలక్ట్రికల్ సామాన్లు మండే స్వభావం ఉన్న పదార్థాలు దూరంగా ఉంచాలని తెలిపారు. పక్క మీద పడుకుని సిగరెట్లు తాగడం కాల్చిన సిగరెట్లు, బీడీలు, అగ్గిపుల్లలు ఆర్పకుండా అజాగ్రత్తగా పారవేయవద్దని అన్నారు. ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం జరిగితే ఆర్పడానికి ఎల్లవేళలా కొంత నీటిని ఇంటిలో నిల్వ చేసుకోవాలని తెలిపారు. అనంతరం వారు అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ సి ఇంచార్జ్ ఎల్.రామకృష్ణ ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.




# బయట వాళ్లు మాట్లాడిందే లోపల సీబీఐ అడుగుతోంది

**ఎమ్మెల్సీ కవిత**

న్యూ ఢిల్లీ మన జనప్రగతి ఏప్రిల్ 15:- ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో అరెస్ట్ అయిన సీబీఐ కస్టడీలో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు మరోసారి చుక్కెదురైంది. కవితకు ఈనెల 23 వరక జ్యుడిషియల్ రిమాండ్ విధిస్తూ.. రౌస్ అవెన్యూ కోర్టు తీర్పునిచ్చింది. న్యాయస్థానం ఆదేశాల మేరకు కవితను మరోసారి తీహార్ జైలుకు తరలించారు. కాగా, మూడు రోజుల కస్టడీ ముగియడంతో సోమవారం ఉదయం కవితను సీబీఐ అధికారులు ప్రత్యేక కోర్టులో సీబీఐ న్యాయమూర్తి కావేరి బవేజా ముందు హాజరు పరిచారు.వాదనలు వినిపించిన సీబీఐ న్యాయవాదులు సాక్ష్యాలను కవిత ముందు పెట్టి విచారించామని తెలిపారు. ఆమె విచారణకు సహకరించలేదని కవితను విచారించేందుకు మరింత సమయం కావాలని న్యాయస్థానాన్ని కోరింది అందుకోసం మరో 14 రోజులు కస్టడీ పొడిగించాలని సీబీఐ కోరింది అయితే కోర్టు మాత్రం 9 రోజుల కస్టడీకి అనుమతించింది ఈనెల 23వ తేదీ వరకు జ్యుడిషియల్ కస్టడీని విధిస్తూ ఆదేశాలిచ్చింది. గతంలో ఈడీ కూడా కవితను రెండు సార్లు కస్టడీలోకి తీసుకుని విచారించిన సంగతి తెలిసిందే.ఇక కోర్టు హాల్ నుంచి బయటకు వచ్చే సమయంలో కవిత మీడియాతో మాట్లాడేందుకు ప్రయత్నించారు. సీబీఐ విచారణపై కీలక కామెంట్స్ చేశారు. ఇది సీబీఐ కస్టడీ కాదని బీజేపీ కస్టడీ అని తీవ్ర విమర్శలు చేశారు బయట బీజేపీ వాళ్లు మాట్లాడిందే లోపల సీబీఐ వాళ్లు అడుగుతున్నారన్నారు ఆడిగిందే అడుగుతున్నారని గత 2 సంవత్సరాల నుంచి అదే విషయాన్ని అడుగుతున్నారన్నారు. విచారణలో కొత్తగా అడిగేది ఏం లేదని కవిత వ్యాఖ్యానించారు.సీబీఐ కస్టడీలో ఉన్న కవితను ఆమె సోదరుడు కేటీఆర్ ఆదివారం కలిశారు కవిత భర్త అనిల్, న్యాయవాది మోహిత్ రావు, వ్యక్తిగత సహాయకుడు శరత్‌తో కలిసి ఢిల్లీలోని సీబీఐ కార్యాలయానికి వెళ్లిన కేటీఆర్ కవితతో ములాఖత్ అయ్యారు. ఆదివారం సాయం త్రం 5:45 గంటలకు సీబీఐ కార్యాలయంలోకి వెళ్లిన కేటీఆర్.. 7:40 గంటలకు బయటకు వచ్చారు. సీబీఐ కస్టడీలో వసతులు, విచారణ తీరు, ఏయే అంశాలపై విచారణ,, తిహార్ జైలులో పరిస్థితి, సీబీఐ అరెస్టు సమాచారం ఎప్పుడు తెలిసింది ? కేసు విచారణలో ఈడీ, సీబీఐ వ్యవహరిస్తున్న తీరు, బెయిల్ పిటిషన్ తదితర అంశాలపై వారి మధ్య చర్చ జరిగినట్ల తెలిసింది.బెయిల్ వస్తుందని, ధైర్యంగా ఉండాలని కవితకు కేటీఆర్ ధైర్యం చెప్పినట్లు సమాచారం. ఇక కవిత సాధారాణ బెయిల్ పిటిషన్‌పై రేపు వాదనలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో కోర్టు తీర్పుపై ఉత్కంఠ నెలకొంది.



# బీటెక్ రవిని గెలిపించండి

పులివెందుల మన జనప్రగతి ఏప్రిల్ 15 :- పులివెందుల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డిని గెలిపించాలని ఆయన కుటుంబ సభ్యులు సోమవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. బీటెక్ రవి తనయుడు మా రెడ్డి రామిరెడ్డి ఆయన కుటుంబ సభ్యులు తేజ రెడ్డి, డాక్టర్ సాహితీ రెడ్డి మేఘనా రెడ్డి పులివెందుల పట్టణంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. పట్టణంలో ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టో కరపత్రాలను పంచుతూ అందులోని పథకాలను గురించి ఓటర్లకు వివరించారు. ముఖ్యంగా మహిళల కోసం తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తదితర వాటి గురించి వివరించారు అలాగే విద్యార్థులకు చదువుకునే ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం పింఛన్ల పెంపు గురించి వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కచ్చితంగా తెలుగుదేశం పార్టీ గెలుపొంది అధికారాన్ని కైవసం చేసుకుంటుందన్నారు. కచ్చితంగా ప్రజలకు మేనిఫెస్టోలో చెప్పినటువంటి అన్ని పథకాలను తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు నెరవేరుస్తారని పేర్కొన్నారు. పులివెందుల ప్రాంతం తో పాటు రాష్ట్రం కూడా అభివృద్ధి చెందాలంటే కచ్చితంగా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని పేర్కొన్నారు. పులివెందుల నియోజకవర్గం లో రవీంద్రనాథ్ రెడ్డి ని గెలిపిస్తే పులివెందుల ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంతో పాటు నిరుద్యోగుల సమస్యలను కూడా ఆయన తీరుస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు భాస్కర్ రెడ్డి, మహబూబ్ బాషా, కాశీం వల్లి, లక్ష్మీదేవి రమీజా కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాష్ట్ర అభివృద్ధి కోసం చంద్రబాబు సీఎం కావటం చారిత్రక అవసరం

విజయవాడ మన జనప్రగతి ఏప్రిల్ 15:- గన్నవరం నియోజకవర్గ టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావుకు వెలమ కుటుంబ సభ్యులు మద్దతు తెలిపారు. ఉంగుటూరు మండలం తేలప్రోలు గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి వెలమ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమావేశంలో యార్లగడ్డ వెంకట్రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం చంద్రబాబు ముఖ్యమంత్రి కావటం చారిత్రక అవసరం అన్నారు. చంద్రబాబుకు గన్నవరం నియోజకవర్గం వేదికగా అవమానం జరిగిందని, ఇక్కడ టీడీపీ జెండా ఎగరేసి బాబుకు గిఫ్ట్ ఇద్దామని పిలుపునిచ్చారు. తనను ఒక్క అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. వెలమ కుటుంబ సభ్యుల సంక్షేమం, అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నిరంతరం అందుబాటులో ఉండి ప్రజలకు సేవ చేస్తానని తెలిపారు. సైకిల్ గుర్తుపై ఓటేసి తనను ఎమ్మెల్యేగా, గాజు గ్లాసు గుర్తుకు ఓటేసి బాలశౌరిని ఎంపీగా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వెలమ కుటుంబ సభ్యులను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు ఎ. సీతారామపురం గ్రామ సర్పంచి బొరపురెడ్డి గణేష్, బొరపురెడ్డి శ్రీనివాసరావు, తేలప్రోలు గ్రామ పార్టీ అధ్యక్షులు బీమవరపు వెంకటరెడ్డి, వేగిరెడ్డి పాపారావు, తదితరులు పాల్గొన్నారు..



# తెలంగాణ రైతు పేరుతో కిషన్ రెడ్డి రైతు దీక్ష

హైదారాబాద్ మన జనప్రగతి ఏప్రిల్ 15:- హిమాయత్ నగర్ డివిజన్ లో కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఎన్నికల ప్రచార యాత్ర ప్రారంభించారు. హిమాయత్ నగర్ హనుమాన్ టెంపుల్ నుంచి ప్రారంభమైంది. డోర్ టూ డోర్ ప్రచారం కిషన్ రెడ్డి నిర్వహిస్తున్నామని తెలిపారు. బీజేపీ మేనిఫెస్టోను ఓటర్లకు వివరిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ గ్యారంటీ లను ప్రశ్నిస్తున్న తెలంగాణ రైతు దీక్ష చేపట్టారు. కాంగ్రెస్ గ్యారంటీ లను ప్రశ్నిస్తున్న తెలంగాణ రైతు పేరుతో బీజేపీ దీక్షను చేపట్టిందని తెలిపారు. వెంటనే 2 లక్షల రుణమాఫీ చేయాలన్నారు. వరికి 500 రూపాయల బోనస్ చెల్లించాలన్నారు. రైతు భరోసా 15 వేలు ఇవ్వాలని కోరారు. రైతు కూలీల అకౌంట్ లో 12 వేలు వెంటనే వేయాలన్నారు. ఎకరానికి 25 వేల పంట నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు నుంచి దేశ వ్యాప్తంగా ఇంటింటికి బీజేపీ ప్రచారం స్టార్ట్ చేశామన్నారు. బీఆర్ఎస్ కు ఓటేస్తే మురికిలో వేసినట్టే అని కీలక వ్యాఖ్యలు చేశారు కాంగ్రెస్ కు లీడర్ లేదు వాళ్ల కూటమికి టెంట్ లేదన్నారు. తెలంగాణలో డబల్ డిజిట్ సీట్లు గెలుస్తామన్నారు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు వచ్చిన సచ్చిన పోయేదేం లేదన్నారు అందరికంటే ముందే అభ్యర్థులను ప్రకటించాం ప్రచారాన్ని స్టార్ట్ చేశామన్నారు దేశ వ్యాప్తంగా ఎక్కడ చూసిన మోడీ నినాదాలే అన్నారు ఎన్డీయే కూటమి 400 సీట్లు గెలుస్తుందని తెలిపారు కాగా కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అస్సాంకి వెళ్లనున్నారు.



# ఆఫ్ఘనిస్తాన్‌లో భారీ వర్షాలు వరదల్లో 33 మంది మృతి

న్యూ ఢిల్లీ మన జనప్రగతి ఏప్రిల్ 15:- ఆఫ్ఘనిస్తాన్‌లో భారీ వర్షాల కారణంగా వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. మూడు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా దాదాపు 33 మంది ప్రాణాలు కోల్పోగా.. 27 మంది గాయపడ్డారు. దీనిపై తాలిబన్ అధికార ప్రతినిధి ఆదివారం అధికారికంగా సమాచారం ఇచ్చారు. ఆకస్మిక వరదలు రాజధాని కాబూల్‌తో పాటు పలు ప్రావిన్సులను ప్రభావితం చేశాయని రాష్ట్ర ప్రకృతి విపత్తు నిర్వహణ మంత్రిత్వ శాఖ తాలిబన్ ప్రతినిధి అబ్దుల్లా జనన్ సైక్ ఆదివారం తెలిపారు 600కు పైగా ఇళ్లు దెబ్బతిన్నాయి లేదా ధ్వంసమయ్యాయని, దాదాపు 200 పశువులు చనిపోయాయని ఆయన చెప్పారు. వరదల కారణంగా దాదాపు 800 హెక్టార్ల వ్యవసాయ భూమి, 85 కిలోమీటర్లకు పైగా రోడ్లు దెబ్బతిన్నాయని జనన్ సైక్ తెలిపారు. పశ్చిమ ఫరా, హెరాత్, దక్షిణ జబుల్, కాందహార్ ప్రావిన్సులు ఎక్కువగా దెబ్బతిన్నాయి. ఆఫ్ఘనిస్తాన్‌లోని 34 ప్రావిన్సుల్లో చాలా వరకు రానున్న రోజుల్లో మరింత వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ మేరకు వాతావరణ శాఖ అంచనాలు వేసింది.

మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
16 -04-2024

# జోరుగా టిడిపి ఎన్నికల ప్రచారం

సింహాద్రిపురం మన జనప్రగతి ఏప్రిల్ 15:- సింహాద్రిపురం మండలంలోని రావుల కొలను ,సుంకేసుల గ్రామాలలో సోమవారం ఉదయం తెలుగుదేశం పార్టీ సింహాద్రిపురం మండల కన్వీనర్ మా రెడ్డి జోగి రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ గ్రామాలలో ఎన్నింటికి తిరుగుతూ టిడిపి మేనిఫెస్టో ప్రచురించిన కరపత్రాలను ఓటర్లకు పంపిణీ చేశారు. మేనిఫెస్టోలోని టిడిపి పథకాలను ఓటర్లకు వివరించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డికి ఒక ఓటు ఎంపీ అభ్యర్థి అయిన భూపేష్ రెడ్డికి మరో ఓటు వేసి ఇరువురిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రతి అధికారంలోకి వస్తే రాష్ట్ర అభివృద్ధితో పాటు సింహాద్రిపురం మండల అభివృద్ధిని కూడా చేస్తారని పేర్కొన్నారు. ముఖ్యంగా టిడిపి ఎన్నికల మేనిఫెస్టోలో మహిళల కోసం ఏర్పాటు చేసిన పథకాలను గురించి మహిళలకు వివరించారు .ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, అలాగే చదువుకునేందుకు పిల్లలకు అందించే ప్రోత్సాహకాలు తదితర వాటి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు టిడిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



# సీతమ్మకు సిరిసిల్ల నేతన్న అరుదైన కానుక

భద్రాచలం మన జనప్రగతి ఏప్రిల్ 15:- శ్రీరామ నవమి సందర్భంగా ఈనెల 17 భద్రాచలంలో రామయ్య కల్యాణోత్సవం జరగనుంది. ఈ వేడుకకు అధికారులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. రామయ్య, సీతమ్మలను దర్శించుకునేందుకు తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు వెళతారు. విలువైన కానుకలను స్వామి, అమ్మవార్లకు సమర్పిస్తారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన చేనేత కళాకారుడు నల్ల విజయ్ సీతమ్మవారి కోసం అరుదైన చీరను తయారు చేశారు.రంగులు మారే త్రీడీ చీరను రూపొందించారు. ఐదున్నర మీటర్ల పొడవు, 48 అంగుళాల వెడల్పు ఉన్న ఈ చీర బరువు 600 గ్రాములు. 18 రోజులు శ్రమించి బంగారు, వెండి, ఎరుపు వర్ణాలతో తయారు చేసినట్లు విజయ్ తెలిపారు. ఇందుకు రూ.48 వేలు ఖర్చయిందని.. ఈ నెల 16న చీరను భద్రాచలం సీతమ్మకు కానుకగా అందించనున్నట్లు వెల్లడించారు.ఇక సీతారాముల కల్యాణానికి సిరిసిల్ల నుండి సీతమ్మకు పెండ్లి చీర వెళ్లనుంది. ప్రతి సంవత్సరం కళ్యాణానికి చేనేత కళాకారుడు వెల్ది హరిప్రసాద్ ఆనవాయితీగా చీరను పంపిస్తున్నాడు. ఈసారి తన చేనేత నైపుణ్యాన్ని ఉపయోగించి చేనేత మగ్గంపై సీత రాముల కళ్యాణం జరిగే తీరు, చీర అంచులో భద్రాద్రి దేవాయాయంలో ఉన్న సీతారాముల ప్రతిరూపాలు వచ్చే



విధంగా చీరను నేశాడు. చీర మొత్తం శంకు, చక్ర నామాలతో పాటు బార్డర్‌లో జైశ్రీరామ్ అనే అక్షరాలు వచ్చే విధంగా చీరను తయారు చేశాడు.ఆరు రోజుల పాటు శ్రమించి ఈ చీరను తయారు చేసినట్లు హరిప్రసాద్ వెల్లడించారు. ఈ చీర బరువు 800 గ్రాములు ఉండగా, ఇందులో రెండు గ్రాముల బంగారం, 150 గ్రాముల వెండి పట్టు దారాలు ఉపయోగించినట్లు చెప్పారు. చీర కొంగులో సీతారాముల కళ్యాణం బొమ్మని నేయడం ఈ చీర విశేషమన్నారు. ఈ చీరను నేడు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు చూపించి, ఆ తర్వాత భద్రాద్రి దేవస్థానానికి అందిస్తానని హరిప్రసాద్ తెలిపాడు.

# ఫోన్ ట్యాపింగ్ కేసు.. ప్రముఖ సినీ నిర్మాతపై కేసు నమోదు

హైద్రాబాదు మన జనప్రగతి ఏప్రిల్ 15:- తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రముఖ నిర్మాత పేరు బయటకొచ్చింది. ఈ వ్యవహారంలో బాధితుడి ఫిర్యాదు మేరకు మైత్రీ మూవీస్ నిర్మాత నవీన్ యర్నేని పేరును పోలీసులు ఈ కేసులో చేర్చారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం వెలుగులోకి వచ్చాక బాధితులు ఒక్కొక్కరుగా పోలీసులను ఆశ్రయిస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రముఖ వ్యాపారవేత్త, ఎన్ఆర్ఐ చెన్నుపాటి వేణుమాధవ్ పోలీసులను కలిశారు. ఫోన్ ట్యాపింగ్ నిందితులు గతంలో తనను కిడ్నాప్ చేసి బెదిరించారని ఆరోపించారు. తన దగ్గర ఉన్న షేర్లను బలవంతంగా రాయించుకున్నారని ఫిర్యాదు చేశారు. ఇందులో మైత్రీ మూవీ మేకర్స్ అధినేత నవీన్ యర్నేని కూడా ఉన్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో పోలీసులు నవీన్ పై కేసు నమోదు చేశారు. గతంలో తాను ప్రారంభించిన క్రియా హెల్త్ కేర్ కంపెనీ వాటాలను బలవంతంగా మార్పించుకున్నారని వేణుమాధవ్ ఆరోపించారు. ఈ వ్యవహారంలో రాధాకిషన్ రావు, ఇన్ స్పెక్టర్ గట్టు మల్లు, ఎస్సై మల్లికార్జునరావుతోపాటు తన సంస్థలోని నలుగురు డైరక్టర్లు కూడా లబ్ది పొందారని చెప్పారు. కాగా, వేణుమాధవ్ ఫిర్యాదుతో సంస్థ ఎండీ రాజశేఖర్ తలశిల, డైరక్టర్లు.. గోపాలకృష్ణ సూరెడ్డి, నిర్మాత నవీన్ యర్నేని, రవికుమార్ మందలపు, వీరమాచనేని పూర్ణచంద్రరావులను ఈ కేసులో నిందితులుగా చేర్చినట్లు పోలీసులు తెలిపారు.



# ఏపీ అభివృద్ధి జగన్ తోనే సాధ్యం

**మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి**

రామాపురం మన జనప్రగతి ఏప్రిల్ 15- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే జగన్మోహన్ సీఎం ను చేయడమే ప్రతి ఒక్కరి బాధ్యత అని లకిరెడ్డి పల్లె మాజీ శాసనసభ్యులు గడిగోడ మోహన్ రెడ్డి అన్నారు గడికోట మోహన్ రెడ్డి రామాపురం మండలం గోపగుడిపల్లి గ్రామం గొల్లపల్లి నుండి తన ప్రచారాన్ని ప్రారంభించారు ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి తో కలిసి ప్రచారంలో మండల వైసీపీ కన్వీనర్ నడిగూడ జనార్దన్ రెడ్డి లకిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాథరెడ్డి రేఖ నారాయణ రాష్ట్ర వైసీపీ యువజన విభాగ జనరల్ సెక్రెటరీ షోరూం వెంకటసుబ్బారెడ్డి సర్పంచుల సంఘం అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి జడ్పిటిసి మాసన వెంకటరమణ చిట్లూరు గ్రామ సర్పంచ్ భూమారపు రామానుజులు, గడికోటశ్రీకాంత్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికి వెళ్లి ప్రచారం లో పాల్గొన్నారు



# వివేకా హత్య కేసు ఏ1 నిందితుడి తో అవినాశ్‌కు పరిచయం ఉంది – సునీత

హైదారాబాద్ మన జనప్రగతి ఏప్రిల్ 15:- వివేకా హత్య కేసులో తాను న్యాయం కోసం ఐదేళ్లుగా ఎదురు చూస్తున్నానని ఆయన కుమార్తె సునీతా నర్రెడ్డి అన్నారు. ఈ కేసుకు సంబంధించి సీబీఐ చేయాల్సింది చాలా ఉందని అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె వివేకా హత్య కేసుకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ కేసులో సీబీఐపై ఒత్తిడి ఉందన్నారు. తాను ప్రదర్శించిన దృశ్యాలు చూస్తే వివేకాది గుండెపోటని ఎవరైనా అనుకుంటారా? అని ప్రశ్నించారు. హత్య జరిగిన రోజు రాత్రి, ఆ తరువాత రోజు ఉదయం కాల్ డేటాతో పాటు గూగుల్ టేకౌట్, ఐపీడీఆర్ డేటాను సునీత వెల్లడించారు. వివేకా హత్య కేసులో ఏ1 నిందితుడు ఎర్ర గంగిరెడ్డి, ఏ3 ఉమాశంకర్‌తో ఎంపీ అవినాశ్‌కు పరిచయం ఉందని సునీత తెలిపారు. అవినాశ్, ఆయన తండ్రి భాస్కర్ రెడ్డితో మరో నిందితుడు సునీల్ యాదవ్ తమ్ముడు కిరణ్ యాదవ్ ఉన్న ఫొటోలను ఆమె ప్రదర్శించారు.



ఉమాశంకర్‌రెడ్డికి అవినాశ్ నుంచి వచ్చిన ఫోన్ కాల్స్ వివరాలు బయటపెట్టారు. ఎంపీ కృష్ణారెడ్డి వివేకాకు చాలా సన్నిహితుడని, శివశంకర్ రెడ్డి ఆయనకు మధ్య ఫోన్‌కాల్స్ ఉన్నాయని, కానీ అవినాశ్ మాత్రం వీళ్లెవరో తెలీదని చెబుతున్నారని అన్నారు. హత్యకు కొన్ని రోజుల ముందు ఓ సభలో వేదికపై అవినాశ్ ఏదో చెబుతున్నా పట్టించుకోకుండా వివేకా వెళ్లిపోతున్న దృశ్యాలను సునీత ప్రదర్శించారు. వివేకా ఇంటి సమీపంలో ఉమాశంకర్ రెడ్డి పరుగెడుతున్న దృశ్యాలు, హత్య జరిగిన తర్వాత మీడియాలో వచ్చిన వార్తల క్లిప్పింగులు, వైసీపీ నేత వ్యాఖ్యలను ఆమె పీపీటీలో పేర్కొన్నారు. ఐదేళ్ల క్రితం తనది ఒంటరి పోరాటమని, ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో ప్రజల నుంచి మద్దతు లభిస్తోందని అన్నారు. ప్రజలకు నిజం తెలిసేందుకు వీటిని ప్రదర్శించినట్టు వివరించారు.

# జగన్ కు తగిలింది రాయా.. ఎయిర్ బుల్లెట్టా?

విజయవాడ మన జనప్రగతి ఏప్రిల్ 15:- ఏపీ ముఖ్యమంత్రి జగన్ పై రాయి దాడి వ్యవహారం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇది జగన్ పై జరిగిన హత్యాయత్నమని వైసీపీ ఆరోపిస్తుండగా... ఇది మరో కొడికత్తా డ్రామా అని టీడీపీ, జనసేన ఎద్దేవా చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో టీడీపీ నేత ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ... విజయవాడలో జగన్ పై జరిగిన రాయి దాడి ఘటనలో తమ అనుమానాలు మరింత బలపడుతున్నాయని చెప్పారు. పోలీసుల తీరు అనుమానాలను మరింతగా పెంచుతోందని... దాడి వివరాలను పోలీసులు ఇంకా ఎందుకు వెల్లడించలేదని ప్రశ్నించారు. జగన్ కు తగిలింది రాయా... లేక ఎయిర్ బుల్లెట్టా అని ఆయన ప్రశ్నించారు.



వైసీపీకి విధేయులుగా పని చేస్తున్న పోలీసులను ఎన్నికల సంఘం తక్షణమే విధుల నుంచి తొలగించాలని చెప్పారు. టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేనాని పవన్ కల్యాణ్ పై కూడా నిన్న రాళ్ల దాడులు జరిగాయని... విపక్ష నేతలకు రక్షణ లేకుండా నిష్పక్షపాతంగా ఎన్నికలు ఎలా జరుగుతాయని ప్రశ్నించారు. పారదర్శకంగా ఎన్నికలు జరగనప్పుడు ప్రజాస్వామ్యానికి విలువ ఏముంటుందని అన్నారు. ఎన్నికలు పక్షపాతం లేకుండా జరగాలంటే వైసీపీకి కొమ్ము కాస్తున్న పోలీసులను పక్కన పెట్టాలని చెప్పారు.

# కాంగ్రెస్ తోనే రాష్ట్ర అభివృద్ధి

## డిసిసి ప్రెసిడెంట్ బాబురావు

పత్తికొండ మన జనప్రగతి ఏప్రిల్ 15:- ఏపీ అభివృద్ధి చెందాలంటే అది కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని జిల్లా డిసిసి ప్రెసిడెంట్ కే బాబురావు, పిసిసి రాష్ట్ర సహాయ కార్యదర్శి చిప్పగిరి లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం పత్తికొండ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ దంక మోగిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల ఆధ్వర్యంలో పార్టీ విజయానికి శయ శక్తుల కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం రావాలంటే అది కాంగ్రెస్ తోనే సాధ్యమని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు నియోజకవర్గం లోని ప్రతి పల్లెలో తిరిగి పార్టీ పూర్వవైభవానికి కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ఏవీ నాయుడు, డి . రంగన్న ల ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ లాజరస్, అడ్వకేట్ ప్రసాద్ బాబు, డిసిసి కార్యదర్శి వెల్దుర్తి శేషయ్య, జిల్లా సహాయ కార్యదర్శి రామలింగయ్య పల్లి రవి, మహమ్మద్ హుస్సేన్, ముస్లిం మైనార్టీ నాయకుడు ఖాద్రి తదితరులు పాల్గొన్నారు.




# అభివృద్ధి సంక్షేమంతోనే జగన్ సీఎం అవుతాడు

**లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథ రెడ్డి**

రామాపురం మన జనప్రగతి ఏప్రిల్ 15:- అభివృద్ధి సంక్షేమం జగన్మోహన్ రెడ్డికి రెండు కళ్ళు లాంటివని అందువలన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిని చేయడం మన అందరి కర్తవమని లకిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాథరెడ్డి అన్నారు ఆయన సోమవారం మండలంలోని గోపగుడపల్లి గ్రామం గొల్లపల్లి నుంచి లకిడిపల్లె మాజీ శాసనసభ్యులు గడికోట మోహన్ రెడ్డి తో కలిసి ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ. వచ్చే ఎన్నికల్లో 175 సీట్లకు 175 సీట్లు సాధిస్తామని. మా గ్రామంలో వైఎస్ఆర్సిపి పార్టీ కార్యకర్తలతో కలిసి ప్రతి ఇంటికి గడపకు వెళ్లి వచ్చే ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి పార్టీకి ఓటు వేయాలని. విశ్వనాథరెడ్డి పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి ని కచ్చితంగా మళ్ళీ ముఖ్యమంత్రిని చేయడమే తమ లక్ష్యమనిఅన్నరు



మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి...
తెలుగు దినపత్రిక
16 -04-2024

## టీడీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించండి

ప్రొద్దుటూరు, మన జనప్రగతి ఏప్రిల్ 15:- టీడీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి వరదరాజుల రెడ్డి సోదరుడు మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన సోములవారి పల్లె పంచాయతీ 2,3,4 వార్డుల నందు ఇంటింటికీ తిరుగుతూ తెలుగుదేశం పార్టీ ప్రవేశ పెట్టిన మ్యానిఫెస్టోలోని పథకాలను వివరిస్తూ తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి వేయించి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డిని, ఎంపీ అభ్యర్థి చడిపిరాళ్ళ భూపేష్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రా రెడ్డి, మాజీ జడ్పీటీసీ వెల్లాల భాస్కర్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వైసీపీ పాలనలో లబ్ధి పొంది వుంటేనే ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయండి

ప్రొద్దుటూరు మన జనప్రగతి ఏప్రిల్ 15:- వైసీపీ పాలనలో లబ్ధి పొంది వుంటేనే ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని గోపవరం పంచాయతీ ప్రజలకు ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి సూచించారు. సోమవారం ఆయన మండల పరిధిలోని గోపవరం గ్రామపంచాయతీలోని ద్వారకా నగర్, కాల్వకట్ట వీధి ప్రాంతాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గోపవరం గ్రామపంచాయతీ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి కి సుస్వాగతం పలికారు. ద్వారకా నగర్, కాల్వకట్ట ప్రాంతాలలో ప్రతి గడపను తొక్కి జగనన్న అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రొద్దుటూరు తాను చేసిన అభివృద్ధిని వ్యక్తిగతంగా సహాయపడిన విధానాన్ని వివరిస్తూ ప్రతి ఒక్క ఓటరుని ఎమ్మెల్యేగా తనకు మరొకసారి, ఎంపీ అభ్యర్థిగా వైఎస్ అవినాష్ రెడ్డికి ఫ్యాన్ గుర్తుపై వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, ఆర్సీపిఏ మెంబర్ కాకర్ల నాగశేషారెడ్డి, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి లక్కిరెడ్డి పవన్ రెడ్డి, స్థానిక నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, వార్డు మెంబర్ కేశవ, ఎంపిటిసి దస్తగిరి రెడ్డి, సర్పంచ్ మోషె, మాజీ సర్పంచ్ దేవి ప్రసాద్ రెడ్డి, ఎంపిటిసి ఓబయ్య, మేరీ ఆదినారాయణ రెడ్డి, మధు, వెంకటరాముడు, ప్రసాద్ తదితరులు



## మూకుమ్మడి పది మంది గ్రామ వాలంటీర్లు రాజీనామా

బొమ్మనహాల్ మన జనప్రగతి ఏప్రిల్ 15 :-



కణేకల్ మండల పరిధిలోని జక్కలవడికి గ్రామ సచివాలయ పరిధిలో పనిచేస్తున్నటువంటి,పది మంది గ్రామ వాలంటీర్లు,ప్రకాష్ రెడ్డి, జి.శ్రీరాములు,నగేష్,అన్వేష్,గీత అరుణ,ఎర్రమ్మ,మహంకాళి,గంగాధర,భువనేశ్వరి,అందరు కలసి, ఎంపీడీవో కార్యాలయంలో ఇన్చార్జ్ ఎంపీడీవో గుండెన్న వారికి జక్కలవడికి.గ్రామ వాలంటీర్లు రాజీనామా పత్రాలు అందజేశారు, ఆంధ్రప్రదేశ్,ప్రభుత్వానికి,ప్రజలకు,రథసారతులుగా,గ్రామ ప్రజలకు సంక్షేమ పథకాలు ఇంటి దగ్గరికి చేరువేస్తున్న పది మంది గ్రామ వాలంటీర్లు వారి వారి,వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేతున్నాము అని మరియు ఆంధ్రప్రదేశ్ రాష్టానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి,రాయదుర్గం మెట్టు గోవిందరెడ్డి వారి,గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని,తెలియజేస్తూ,వారి వారి,రాజీనామా పత్రాన్ని మండల ఇంచార్జ్ ఎంపీడీవో గుండెన్న వారికి అందజేశారు,ఈ కార్యక్రమంలో జక్కలవడికి గ్రామ ప్రజాప్రతినిధులు కనేకల్ మండల టౌన్ కన్వీనర్ టి. కేశవరెడ్డి,కన్వీనర్ ఆలూరు చిక్కన్న, తదితర వైస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు,

## పెద్దమ్మ తల్లి ఉత్సవ విగ్రహ ప్రాణప్రతిష్ట

### ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే

యాడికి మన జనప్రగతి ఏప్రిల్ 15 :- యాడికి మండల పరిధిలోని పిన్నేపల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లి ఉత్సవ విగ్రహ ప్రాణ ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుండి పెద్దమ్మ తల్లి అమ్మవారికి పురోహితులు అభిషేకాలు, కుంకుమార్చనలు, నవగ్రహ పూజ, ప్రాణ ప్రతిష్ట పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతిష్ట అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ ప్రతిష్ట పూజా కార్యక్రమాలకు తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ వేడుకల్లో గ్రామ ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు.

## ఆంజనేయ స్వామి దేవ స్థానంనందు వేడుకలు

యాడికి,మన జనప్రగతి ఏప్రిల్ 15 :- యాడికి హాస్పిటల్ కాలనీ కోన రోడ్డు నందు వెలిసిన శ్రీ శ్రీ శ్రీ ఆంజనేయ స్వామి గుడి నందు స్వామివారికి శ్రీరామనవమి పండుగ సందర్భంగా ఉదయం అభిషేకం మరియు మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో భక్తాదులు , అందరూ కలిసి స్వామివారి సేవలో పాల్గొని జయప్రదం చేయాలని కోరుకుంటూ



## చాగలేరు,గుండ్లపల్లి లో విస్తృత ప్రచారం లో డాక్టర్ దినేష్ రెడ్డి

వేముల మన జనప్రగతి ఏప్రిల్ 15:- అర్హతే ప్రామాణికంగా తీసుకుని,కులమతాలకు,వర్గాలకు,ప్రాంతాలకు మరియు పార్టీ అతీతంగా అభివృద్ధి సంక్షేమాన్ని అందించిన సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డిని మరొకసారి ఆశీర్వదించి పులివెందుల నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థిగా జగన్ మోహన్ రెడ్డిని,కడప పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వైయస్ అవినాష్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని ముఖ్యమంత్రి బామరిది డాక్టర్ ఈ.సి దినేష్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం వేముల మండల పరిధిలోని చాగలేరు,గుండ్లపల్లి గ్రామలలో ఆయన ఎన్నికల ప్రచారాన్ని వేముల మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబశివరెడ్డి, వేముల మండల పరిశీలకులు వేముల జెడ్పీటీసీ కొకటం వెంకట బయపు రెడ్డి,పిసిబి సభ్యులు మరక శివ కృష్ణ రెడ్డి,వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ,యువ నాయకులు నాగెళ్ళ పవన్ విశ్వేశ్వర్ రెడ్డి,హర్ష వర్ధన్ రెడ్డి లతో కలిసి చేపట్టారు.చాగలేరు,గుండ్లపల్లి గ్రామాలలో ప్రతి గడప గడపకు పెళ్లి జగన్ ప్రభుత్వంలో జరిగినటువంటి అభివృద్ధి మరియు సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ "ఫ్యాను గుర్తుకు మీ ఓటు" వేయాలని తెలుపుతూ కరపత్రాలను పంపిణీ చేశారు..ముందుగా డాక్టర్ ఈ.సి దినేష్ రెడ్డి చాగలేరు లోని శ్రీ సీతారాముల దేవస్థానం నందు పూజా కార్యక్రమం నిర్వహించి తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు.అనంతరం చాగలేరు,గుండ్లపల్లి ప్రజలు ఘనస్వాగతాన్ని పలికి,అడుగడుగునా పూల బాటలు వేస్తూ ఘన స్వాగతాన్ని పలికారు.ఈ కార్యక్రమంలోయువ నాయకులు నాగెళ్ళ మహేశ్వర్ రెడ్డి,ఇసి మహేశ్వర్ రెడ్డి,రామిరెడ్డి ప్రవీణ్ కుమార్ రెడ్డి,లాయర్ హరినాథ్ రెడ్డి,పట్రా సంఘం ఆర్గనైజేషన్ డైరెక్టర్ చల్లా సునీల్ కుమార్,గండి మాజీ పాలకవర్గ సభ్యులుచెల్లుబొయిన రెడ్డెయ్య,మాజీ ఎంపీటీసీ మల్ రెడ్డి,చంద్ర శేకర్ రెడ్డి,సుబ్బారెడ్డి,మధు రెడ్డి,హేమాద్రి రెడ్డి,ఎంపీటీసీ లక్ష్మీదేవి,సర్పంచులు చెన్నారెడ్డి,గంగరాజు,అర్జున,కె.వి రమణ,ఉత్తయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.





## జగన్ ఆరోగ్యం కోసం 101 టెంకాయలతో పూజ

ప్రొద్దుటూరు, మన జనప్రగతి ఏప్రిల్ 15:- రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సంపూర్ణ ఆరోగ్యంతో వుండాలని కోరుతూ సోమవారం ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు స్థానిక గోపవరం పంచాయతీలోని మల్లెలమ్మ దేవస్థానం నందు 101 టెంకాయలతో పూజ నిర్వహించారు. అనంతరం వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి మాట్లాడుతూ వైసీపీ అధినేత, సీఎం జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఆయనపై రాయితో దాడి చేసిన నేపథ్యంలో ఆయనకు ఇటువంటి ప్రమాదాలు జరగకుండా ఆరోగ్యంగా ఉండాలని ఈ పూజ నిర్వహించామన్నారు.



ప్రజాభిమానం, దేవుని దయ ఆయన మీద వుండటం వలనే ఆయనకు పెను ప్రమాదం తప్పిందన్నారు.

## చంద్రబాబు నాయుడు డబ్బులకు సీట్లు అమ్ముకున్నాడు

### మాజీఎమ్మెల్యే వీర శివారెడ్డి

కమలాపురం మన జనప్రగతి ఏప్రిల్ 15:- తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే ఎమ్మెల్యే సీట్లను డబ్బులు ఒక అమ్ముకున్నారని మాజీ ఎమ్మెల్యే వేరు శివారెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. సోమవారం కమలాపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో టిడిపి తుడిచిపెట్టుకుపోతుందన్నారు.ఉమ్మడి కడప జిల్లాలోని 10 స్థానాలలో టిడిపి ఓటమి తప్పదని జోష్యం చెప్పారు.



గెలుపు గుర్రాలను,సీనియార్టీని కాదని డబ్బుకే అధిక ప్రాధాన్యత ఇచ్చాడని ఆయన ఆరోపించారు. కమలాపురంలో నాలుగు సార్లు ఓడిపోయిన కుటుంబానికి టికెట్ ఎలా ఇస్తారని ప్రశ్నించారు. నేను మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచా ప్రజల్లో జనాదరణ ఉన్న వ్యక్తిని. చంద్రబాబు నాయుడు ఒక విజన్ ఉన్న నాయకుడు అనుకున్న, కానీ డబ్బులకు అమ్ముడుపోయాడని తర్వాత తెలిసిందన్నారు విలువ లేని పార్టీలో ఒక క్షణం కూడా ఉండలేనని స్పష్టం చేశారు.

నా కార్యకర్తలతో చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకుంటునని ఆయన తెలిపారు. వైసీపీలోకి రావాలని ఇప్పటికే ఎంపీ అవినాష్ రెడ్డి, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జున్ రెడ్డి, ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి లు ఇప్పటికే పళ్ళు దఫాలుగా విస్తృతస్థాయిలో చర్చలు జరిపారు.తాజాగా వీర శివారెడ్డి ప్రకటనతో వైసీపీలో చేరేందుకు మార్గం సుగుమం అయినట్లు తెలిసింది. ఇప్పటికే తెలుగుదేశం పార్టీ మాజీ కార్యదర్శి సాయినాథ్ శర్మ వైసీపీ పార్టీలో చేరడం జరిగింది, తాజాగా వీర శివారెడ్డి కూడా పార్టీలో చేరితే తమకు మరింత బలం చేకూరుతుందని వైసీపీ నాయకులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. తమ ఎమ్మెల్యే అభ్యర్థి రవీంద్రనాథ్ రెడ్డికి ముచ్చటగా మూడోసారి విజయం తధ్యమని ధీమాలో ఉన్నారు.

## అగ్ని ప్రమాదాలపై అవగాహన

ప్రొద్దుటూరు, మన జన ప్రగతి ఏప్రిల్ 15:- అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా రెండవరోజు సోమవారం స్థానిక శివాలయం సెంటర్, ఆర్టీసీ బస్టాండ్, రాజీవ్ సర్కిల్ నందు వాటర్ డెమో ద్వారా అవగాహన కల్పించారు. ఇందులో లాంగ్ బ్రాంచ్, షార్ట్ బ్రాంచ్, ఆక్రాన్ నాజిల్, డిఫ్యుసర్ బ్రాంచ్, ట్రిపుల్ పర్పస్ నాజల్, పొగనిండిన ప్రదేశాలలో వాడే రివాల్వింగ్ బ్రాంచ్, ఫోం బ్రాంచ్ మొదలగు పరికరాలు పనిచేయు విధానం వాటర్ డెమో ద్వారా చూపించారు. అనంతరం కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక అధికారి రఘునాథ, సిబ్బంది పాల్గొన్నారు.

మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
16 -04-2024

# ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులకు సూచనలు

పులివెందుల మన జనప్రగతి ఏప్రిల్ 15 :- 2024 సార్వత్రిక ఎన్నికలకు పులివెందుల నియోజకవర్గానికి పోటీ చేసే అభ్యర్థులకు సూచనలు పులివెందుల నియోజకవర్గ ఆర్ఓ వెంకటేశ్వర్లు సోమవారం స్థానిక రెవిన్యూ డివిజనల్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగినది. అనంతరం ఆయన మాట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికలకు పులివెందుల నియోజకవర్గం నుండి పోటీ చేసే అభ్యర్థులకు నామినేషన్లు వేయడానికి ఎలాంటి సందేహాలు ఉన్నా రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో సమాచార సలహా విభాగము నిర్వహించడం జరిగినదని పోటీ చేసే అభ్యర్థులకు దరఖాస్తులు కూడా కార్యాలయం నుండి ఇవ్వడం జరుగుతుందని నామినేషన్ అభ్యర్థులకు గెజిటెడ్ అధికారులు కూడా నియమించడం జరిగినదని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సార్వత్రిక ఎన్నికలకు ఏప్రిల్ 18 నుండి 25వ తేదీ వరకు నామినేషన్ దరఖాస్తులను తీసుకోవడం జరుగుతుందని, నామినేషన్ లో పరిశీలన 26వ తేదీ ఉంటుందని ఉపసంహరణ 29వ తేదీ ఉంటుందని మే 13వ తేదీ ఎన్నికల పోలింగ్ ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్లు వేయడానికి వచ్చే అభ్యర్థులు ఎన్నికల నియమాలను పాటిస్తూ నామినేషన్ వేయడానికి వచ్చేటప్పుడు తక్కువ మందితో ఒకరి తర్వాత ఒకరు వచ్చి నామినేషన్ వేసి ఇబ్బంది లేకుండా వెళ్లేలా సహకరించాలని కోరారు. ఎన్నికలకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణకు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరుపుకోకుండా విజిలెన్స్ కమిటీ ఇతర ఇతర ప్రాంతాలలో చెక్పోస్టులను ఏర్పాటు చేయడం జరుగుతుందని పూర్తిగా నిఘా కోసం నిఘా టీములను ఏర్పాటు చేయడం జరిగినది తెలిపారు. బ్యాలెట్ ద్వారా ఓటు వేసే అభ్యర్థులు తమ ఓటు హక్కును కార్యాలయంలో ఉపయోగించుకోవడానికి బూత్ ను ఏర్పాటు చేయడం జరిగినదని బ్యాలెట్ ద్వారా ఓటు వేసే వాళ్లు ఇక్కడ ప్రాంతం వారి అయితే ఈ ప్రాంతంలోనే ఓటు హక్కును ఉపయోగించుకోవచ్చని ఇతర జిల్లాల వారు అయితే కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి ఉపయోగించుకోవాలని తెలియజేయడం జరిగినది.ఎన్నికలకు సంబంధించి ఓటు కోసం దరఖాస్తులు కానీ పేర్లు,చిరునామాలు మార్చే దరఖాస్తులను ఇకనుండి తీసుకోవడం జరగదని తెలిపారు.ఎవరైనా ఓటు వేయలేని పరిస్థితుల్లో ఉండి ఉంటే వారిని ఇంటి దగ్గర నుండే ఓటు వినియోగించుకునేలా సిబ్బంది పూర్తిగా సహకరిస్తారని తెలిపారు.ఈ సమావేశంలో పులివెందుల ఎంఆర్ఓ రమేష్ బాబు పాల్గొన్నారు.




# యాడికిలో కాంగ్రెస్ ముమ్మర ప్రచారం

యాడికి మన జనప్రగతి ఏప్రిల్ 15 :-
తాడిపత్రి నియోజకవర్గ కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి గుజ్జల నాగిరెడ్డి యాడికిలో ముమ్మర ప్రచారం లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 9 గ్యారెంటీ పథకాలు అమలు చేస్తామని గుజ్జల నాగిరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలోయాడికి కాంగ్రెస్ మండల కన్వీనర్ బి మాబు, సిపిఐ నాయకులు వి రాముడు యాడికి మండల సహాయ కార్యదర్శి, విపి రామంజి కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు, తాడిపత్రి మండల కన్వీనర్ ఆర్ నరసింహనాయుడు,ఈ కార్యక్రమంలోకాంగ్రెస్, సిపిఐ, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ

యాడికి మన జనప్రగతి ఏప్రిల్ 15 :-



తాడిపత్రి తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి జేసి అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు, స్థానిక యాడికి పట్టణంలోని 15 వార్డులో సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకు వివరిస్తూ ఇంటింటి ప్రచారం చేసిన తెలుగు యువత విభాగం. టిడిపి పట్టణ అధ్యక్షులు వెలిగండ్ల ఆదినారాయణ, బీసీ సెల్ అధ్యక్షుడు తిరంపురం నీలకంఠ ఆధ్వర్యంలో 15 వార్డ్ లో ఇంటింటికి తిరుగుతూ వచ్చే ఎన్నికల్లో జేసీ అస్మిత్ రెడ్డి సైకిల్ గుర్తుకు ఓటేసి ,వేయించి, గెలిపించి యాడికి మండల అభివృద్ధికి సహకరించాలని, అలాగే చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే సంక్షేమం మరియు అభివృద్ధి రెండు సాధ్యమవుతాయని తెలపడం జరిగినది ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి మైనార్టీ అధ్యక్షుడు సుభహాన్, మాయ కుంట్ల నారాయణస్వామి, మైనార్టీ విభాగం సెల్ పాయింట్ చాంద్ బాషా, కరెంట్ రహమతుల్లా, బేల్దారి మేస్త్రి వీరేష్, గుండా నారాయణస్వామి, (జనసేన) పప్పు వెంకటేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ప్రజలలోకి వెళ్లి సంక్షేమ పథకాలను వివరించండి

## ఎమ్మెల్యే రవి రెడ్డి

చెన్నూరు మన జనప్రగతి ఏప్రిల్ 15:- ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇస్తున్న సంక్షేమ పథకాలను, అలాగే మండలంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల విషయాలను ప్రజలకు తెలియజేయాలని, అందుకు వైఎస్ఆర్సిపి మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, బూత్ కమిటీ సభ్యులు అందరూ సమన్వయంతో కలిసికట్టుగా పనిచేయాలని వైయస్ఆర్ సీపీకి అత్యధిక మెజారిటీ వచ్చే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే పోచం రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి వైయస్సార్సీపి నాయకులకు కార్యకర్తలకు సూచించారు, సోమవారం చెన్నూరు లోని స్థానిక బ్రాహ్మణ వీధిలో వైఎస్ఆర్సిపి నూతన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన వైఎస్ఆర్సిపి నాయకులకు ,కార్యకర్తలకు, బూత్ కమిటీల సభ్యులకు పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, పార్టీలకతీతంగా కులాలకు మతాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించారని, ఈ ఐదు సంవత్సరాలలో ఆయన రాష్ట్రంలో సుస్థిర పాలన ప్రజలకు అందివ్వడం జరిగిందని, ఆయన పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని, రాబోవు సార్వత్రిక ఎన్నికలలో వైఎస్ఆర్సిపి అత్యధిక స్థానాలు కైవసం చేసుకుని మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి కొనసాగుతారని ఆయన తెలియజేశారు, ఈ కార్యక్రమంలో . ఎమ్మెల్యే పోచం రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి తనయులు చింతకొమ్మదిన్నె జడ్పిటిసి నరేన్ రామాంజనేయులు రెడ్డి , కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు,



# కులాలు,పార్టీలు,చూడకుండా అర్హులైన పేదలకు పథకాలు

## మెట్టు గోవిందరెడ్డి

బొమ్మనహాల్ మన జనప్రగతి ఏప్రిల్ 15 :-
మనందరి సీఎం జగన్మోహన్ రెడ్డి పాలనలో మీ ఇంట్లో మంచి జరిగి ఉంటేనే ఫ్యాను గుర్తుకు ఓటయ్యాలని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ,రాయదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి ప్రజలను కోరారు. సంక్షేమ పథకాలు పొందిన ప్రతి మీరే మాకు స్టార్ క్యాంపెయినర్లని పేర్కొన్నారు.రాయదుర్గం కోట పైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా గెలుపే లక్ష్యంగా,ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి 2024 జరగబోయే ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా దూసుకు వెళ్లాలని కార్యకర్తలకు"మెట్టు" పిలుపునిచ్చారు,బొమ్మనహాల్ మండల పరిధిలోని,నేమకల్లు, సిద్ధరాంపురం,చంద్రగిరి,కురవల్లి, గ్రామాలలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు,అంతకు ముందు నేమకల్ గ్రామం లో అత్యంత ప్రసిద్ధిగాంచిన శ్రీశ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డికి,గ్రామ వాసులు, వైస్సార్సీపీ నేతలు అపూర్వ స్వాగతం పలికారు.అడుగడుగునా పులవర్షం కురిపించారు.ఈమరో నెలరోజుల్లో జరిగే ఎన్నికల్లో మీకు మంచి జరిగి ఉంటేనే వైస్సార్సీపీ ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలోమండల కన్వీనర్ ఆర్ రామాంజనేయులు,వైస్ ఎంపీపీ కొట్టాలపల్లి రమేష్, మండల సీనియర్ నాయకుడు ఎంపీటీసీలు , వైఎస్ఆర్ సీపీ ముఖ్యనాయకులు, సచివాలయ కన్వీనర్లు,బూత్ ఏజెంట్లు,గృహసారథులు,వార్డ్ మెంబర్లు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు,



# ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడే వ్యక్తి అరెస్ట్

గాలివీడు మన జనప్రగతి ఏప్రిల్ 15:-
జలసాలకు అలవాటు పడి డబ్బుల కోసం వాహనాలు చోరీ చేస్తున్న వ్యక్తిని కదిరి అర్బన్ పోలీసులు పట్టుకొని అతని వద్దనుండి 15 లక్షల విలువ చేసే ,30 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. కదిరి అర్బన్ చేయి సర్కిల్ పోలీస్ స్టేషన్లో మీడియాకు వివరాలను వెల్లడించారు. అన్నమయ్య జిల్లా గాలివీడు మండలం తూముకుంట కు చెందిన వీరారెడ్డి, జల్సా లకు అవసరం అయినా డబ్బు కోసం ద్విచక్ర వాహనాలు దొంగలించడం అలవాటు చేసుకున్నాడు. దీంతో వరుసగా ద్విచక్ర వాహనాలను చోరీ చేస్తూ వచ్చిన డబ్బులతో జల్సాలు చేసుకుంటూ ఉంటున్నాడు. కదిరిలో రాయచోటి రోడ్డులో పోలీసులు వాహనాలు తనిఖీలు చేస్తుండగా నంబర్ ప్లేట్ లేని వాహనంలో వచ్చిన వీరారెడ్డిని ఆపారు. అయితే అతని కదలికలపై అనుమానస్పదంగా ఉండడంతో పోలీసులకు అనుమానం వచ్చి వీరారెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు విచారణ చేపట్టగా నిందితుడి నుండి అసలు విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఇటీవల కాలంలో కదిరి తో పాటు పరిసర మండలాలలో వరుసగా ద్విచక్ర వాహనాలు చోరీకి గురయ్యాయి. ఈ చోరీ సంఘటనలో ప్రధాన సూత్రధారి వీరారెడ్డి అని తేలడంతో అతన్ని అరెస్టు చేసి ఇచ్చిన సమాచారం ఆధారంగా 30 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. వీటిలో దాదాపు 15 లక్షల దాకా ఉంటుందని సి పుల్లయ్య వెల్లడించారు. ఈ వాహనాలకు సంబంధించి ఇప్పటివరకు 19 మంది యజమానులు తమ వాహనాలను గుర్తించినట్లు తెలిపారు. నిందితుడు వీరారెడ్డి పై ఇప్పటికే గతంలో తాడిపత్రి అనంతపురం ప్రాంతాల్లో కేసులు నమోదయినట్లు సిఐ తెలిపారు. ద్విచక్ర వాహనాల చోరీ కేసులో చాకచక్యంగా వ్యవహరించి నిందితుడిని పట్టుకోవడంతోపాటు 30 వాహనాలను రికవరీ చేసిన పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా అభినందించారు.



# యువ శక్తే ప్రగతికి చుక్కాని ఎస్సై నరేష్

ఉరవకొండ మన జనప్రగతి ఏప్రిల్ 15:-
వజ్రకరూర్ మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఎస్సై నరేష్ అధ్యక్షతన రిటైర్డ్ ఎంపీహెచ్ఈఓ పట్టా కాజాపీర ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 161వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా సామాజిక సేవ కార్యకర్త, జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి అంతర్జాతీయ సేవా భారత్ అవార్డు గ్రహీత ఎంపీ మల్లికార్జున, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జాతీయ అవార్డు గ్రహీత , సామాజిక సేవా కార్యకర్త బెంజిమెన్, సుకుమార్ హాజరై ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ... స్వామి వివేకానంద జనవరి 12, 1863 న కలకత్తా,బెంగాలు ప్రెసిడెన్సీ, బ్రిటీషు పరిపాలనలో భారతదేశం లో జన్మించారు. ఇతని పూర్వ నామం నరేంద్ర నాథ్ దత్తా. రామకృష్ణ పరమహంస ప్రియ శిష్యుడు. వేదాంత, యోగ తత్త్వ శాస్త్రములలో సమాజముపై అత్యంత ప్రభావము కలిగించిన ఒక ప్రఖ్యాత ఆధ్యాత్మిక నాయకుడు. హిందూ తత్వ చరిత్ర, భారతదేశ చరిత్రలలోనే ఒక ప్రముఖ వ్యక్తి. రామకృష్ణ మఠం వ్యవస్థాపకుడు.భారతదేశాన్ని జాగృతము చెయ్యడమే కాకుండా అమెరికా, ఇంగ్లాండులలో యోగ, వేదాంత శాస్త్రములను తన ఉపన్యాసముల ద్వారా, వాదనల ద్వారా పరిచయము చేసిన ఖ్యాతి అతనికి ఉంది. గురువు గారి కోరిక మేరకు అమెరికాకు వెళ్ళి అక్కడ హిందూ మత ప్రాశస్త్యం గురించి ఎన్నో ఉపన్యాసాలు చేశాడు. భారతదేశాన్ని ప్రేమించి, భారతదేశం మళ్ళీ తన ప్రాచీన ఔన్నత్యాన్ని పొందాలని ఆశించిన వారిలో ముఖ్యులు స్వామి వివేకానంద. అతని వాగ్ధాటికి ముగ్ధులైన అమెరికా ప్రజానీకం బ్రహ్మరథం పట్టింది. ఎంతో మంది అతనికి శిష్యులయ్యారు. పాశ్చాత్య దేశాలలోకి అడుగు పెట్టిన మొదటి హిందూ సన్యాసి ఈయనే. తూర్పు దేశాల తత్త్వమును షికాగోలో జరిగిన ప్రపంచ మత జాతర (పార్లమెంట్ ఆఫ్ వరల్డ్ రెలిజియన్స్) లో 1893 లో ప్రవేశపెట్టాడు. అక్కడే షికాగోలోను, అమెరికాలోని ఇతర ప్రాంతాలలోను ప్రజల అభిమానాన్ని చూరగొన్నాడు. ఈ కార్యక్రమంలో గూళ్య పాలెం పీరా, కానిస్టేబుల్ రామాంజనేయులు, నాగరాజు , కుళ్లాయి స్వామి మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
16 -04-2024

# అ 'పూర్వ'ంగా విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఉరవకొండ మన జనప్రగతి ఏప్రిల్ 15:- ఏరా ఎలాగున్నావ్ ఎన్నాళ్లయిందో మిమ్మల్ని చూసి. ఇంట్లో అందరూ బాగున్నారా అంటూ బాల్య స్నేహితులు నాలుగు దశాబ్దాల తరువాత కలుసుకున్నారు. తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. షష్టి పూర్తి చేసుకునే తరుణం ఆసన్నమవుతున్న సమయంలో ఒక్కసారిగా కలుసుకోవడంతో అందరూ బాలలుగా వారి ఆనందోత్సాహాలతో తమ అమూల్యమైన సమయాన్ని కొద్ది గంటల పాటు గడిపారు. కరచాలనాలు, కౌగిలింతలతో తమ కలయికను పూర్తి కానివ్వక చిన్నప్పటి అనుభవాలను నెమరు వేసుకుంటూ మనస్ఫూర్తిగా నవ్వుకున్నారు. ఎన్నో భావోద్వేగాల మధ్య తమకు దొరికిన ఆ కొద్ది మధుర క్షణాలను ఆనందంగా గడిపారు. ఏదో తెలియని ఆనందం, వింత అనుభూతుల మధ్య వారంతా కలిసి ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. నాలుగు దశాబ్దాల తరువాత తన ఒడిలో విద్యనభ్యసించిన చిన్నారులను చూసుకొని వారు చదివిన పాఠశాల కూడా ఎంతో మురిసిపోయింది.



**ఆత్మీయ పలకరింపులతో మురిసిపోయారు..**

కాటా వెంకటప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం సమావేశం అయ్యారు. పాఠశాలలో 1978 లో 10వ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు 46 ఏళ్ల తరువాత మొదటిసారిగా కలుసుకున్నారు. సుమారు 40 మంది పూర్వ విద్యార్థులు తమ కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి ఆప్యాయ పలకరింపులతో సరదాగా గడిపారు. కుటుంబ సభ్యులను ఒకరినొకరు పరిచయాలు చేసుకున్నారు. అనంతరం పాఠశాలలో తమకు విద్య నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించుకున్నారు. వారికి అందుబాటులో ఉన్న ఉపాధ్యాయులు హనుమంతప్ప, కాడప్ప, నాగరాజు, అక్కులప్ప ను సన్మానించారు. అనంతరం అందరూ కలిసి సహపంక్తి భోజనం చేసి అనంతరం తమ జ్ఞాపకాలను, అనుభవాలను కుటుంబ సభ్యుల పరిచయాలతో తమకున్న కాలాన్ని గడిపారు. అనంతరం పాఠశాల అభివృద్ధికై ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణలతకు లక్ష 25 వేల రూపాయలు విరాళంగా ఇచ్చారు. ఈ కార్యక్రమం మహబూబ్ దౌల, షౌకత్ అలీ, లక్ష్మీనారాయణ, మనోహర్, చక్రపాణి ఆధ్వర్యంలో సమ్మేళనం ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణలత, స్థానికులు పట్టా ఖాజాపీరా మరియు పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు సోమశేఖర్, కరణం అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ మోహన్ రెడ్డిపై రాళ్ల దాడిని స్పందించిన పవన్ కళ్యాణ్

విజయవాడ మన జనప్రగతి ఏప్రిల్ 15:- ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిపై రాళ్ల దాడి ఘటనపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. జగన్ రాయి దాడిలో డీజీపీ, ఇంటిలిజెన్స్ ఛీఫ్‌ను తొలగిచాలంటూ ట్వీట్ చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి మీద గులక రాయితో దాడి విషయంలో బాధ్యత వహించాల్సిన అధికారులతోనే విచారణ చేయిస్తే ఎలా? అని ప్రశ్నించారు. "వీవీఐపీ కేటగిరీలో ఉన్నారనే కదా సదరు పాలకుడు ఏ ప్రభుత్వ కార్యక్రమానికి వెళ్ళినా పరదాలు కట్టి చెట్లు కొట్టేసేవారు. అన్నీ పట్టపగలే నిర్వహించారు కదా. మరి ఏ ఉద్దేశంతో విజయవాడ నగరంలో విద్యుత్ కూడా నిలిపివేసి చీకట్లో యాత్ర చేయించారు? పరదాలూ కట్టలేదు... చెట్లూ కొట్టలేదు?"



అని నిలదీశారు. ఈ దాడి విషయంలో రాష్ట్ర పోలీసు యంత్రాంగానికి బాస్ అయిన డీజీపీ, ఇంటెలిజెన్స్ చీఫ్, విజయవాడ పోలీస్ కమిషనర్, ముఖ్యమంత్రి సెక్యూరిటీ అధికారుల పాత్ర గురించీ విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. వాళ్ళు తీసుకున్న భద్రతా చర్యల్లో లోపాలు ఏమిటని.. ఇంటెలిజెన్స్ వైఫల్యం ఏమిటనేది తేలాలన్నారు. ముందుగా సదరు అధికారులను బదిలీ చేసి, సచ్ఛీలత కలిగిన అధికారులకు విచారణ బాధ్యత అప్పగిస్తేనే.. గులక రాయి విసిరిన చేయి... ఆ చేయి వెనక ఉన్నదెవరో బయటపడుతుందన్నారు. సూత్రధారులు, పాత్రధారులెవరో తేలుతుందని చెప్పుకొచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటించి ఎన్నికల సభలో పాల్గొన్నప్పుడే సెక్యూరిటీపరమైన లోపాలు వెల్లడయ్యాయని గుర్తుచేశారు. ఇలాంటి అధికారులు ఉంటే ప్రధానమంత్రి మరోసారి పర్యటించినప్పుడూ ఇంతే నిర్లక్ష్యం ప్రదర్శిస్తారని విమర్శించారు.

# ఏప్రిల్ 18 నుంచి 'ఇంటర్' రీ వెరిఫికేషన్, రీ కౌంటింగ్‌కు ఫీజు చెల్లింపులు

విజయవాడ మన జనప్రగతి ఏప్రిల్ 15:- ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులతోపాటు ఇంప్రూవ్‌మెంట్ రాయాలనుకునే విద్యార్థులు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల కోసం ఏప్రిల్ 18 నుంచి ఫీజు చెల్లించాలని ఇంటర్ బోర్డు పేర్కొంది. ఫీజు చెల్లింపులకు ఏప్రిల్ 24వ తేదీని చివరి తేదీగా నిర్ణయించారు. ఈ మేరకు ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి సౌరభ్ గౌర్ ఓ ప్రకటనలో తెలిపారు. అలాగే మార్కులు తక్కువగా వచ్చిన విద్యార్థులు రీ కౌంటింగ్, రీ వెరిఫికేషన్ కోసం కూడా ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 24వ తేదీల్లో ఫీజు చెల్లించాలని సూచించారు. ఒక్కో పేపర్ జవాబు పత్రం రీ వెరిఫికేషన్‌కు రూ.1300 చెల్లించాలని సూచించారు. అలాగే ఒక్కో పేపర్ రీకౌంటింగ్‌కు రూ.260 చెల్లించాలని తెలిపారు. ఇక సప్లిమెంటరీ పరీక్షల కోసం దరఖాస్తు చేసుకునే ఇంటర్ మొదటి, రెండో సంవత్సరం విద్యార్థులు పేపర్లతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ రూ.550 చెల్లించాలి.



ఇక ప్రాక్టికల్స్‌కు రూ.250, బ్రిడ్జి కోర్సులకు రూ.150 చొప్పున చెల్లించాలని ఆయన వివరించారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో అన్ని పేపర్లు ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఇంప్రూవ్‌మెంట్ పరీక్షలు రాయాలను కుంటే.. అటువంటి వారు రూ.550 పరీక్ష ఫీజుగా చెల్లించాలి. దీంతో పాటు ఒక్కో పేపర్‌కు రూ.160 చొప్పున చెల్లించాలి. మొదటి, రెండో సంవత్సరం రెండిటికీ ఇంప్రూవ్‌మెంట్ రాయాలనుకుంటే.. సైన్స్ విద్యార్థులు రూ.1440, ఆర్ట్స్ విద్యార్థులు రూ.1240 ఫీజుగా చెల్లించాలని ఆయన సూచించారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలను తమ తమ కాలేజీల్లోని ప్రిన్సిపల్స్‌ను సంప్రదించాలని సూచించారు. కాగా ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు మే 25 నుంచి జూన్ 1 వరకు నిర్వహించనున్నామని ఇప్పటికే ఇంటర్ బోర్డు స్పష్టం చేసింది. ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 24వ తేదీల్లో ఫీజు చెల్లించిన వారు మాత్రమే అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు అవకాశం కల్పిస్తారు.

# రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే సీఎంగా చంద్రబాబు నాయుడు కె సాధ్యం

బొమ్మనహళ్ మన జనప్రగతి ఏప్రిల్ 15:- రాష్ట్ర ప్రజలకు అన్ని విధాలుగా న్యాయం చేసే నాయకుడు టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అని తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండాపురం కేశవరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ఎల్బీనగర్ గ్రామంలో బాబు సూర్యుడి భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ రానున్న ఎన్నికల్లో కాలవ శ్రీనివాసులకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే సీఎంగా చంద్రబాబు మళ్లీ అధికార పగ్గాలు చేపట్టాలన్నారు. జగన్ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి ఆగిపోయిందన్నారు. కేంద్రంలో నరేంద్రమోదీ, రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వాలు ఏర్పడితే డబుల్ ఇంజిన్ పాలనతో పరిశ్రమలు వస్తాయన్నారు. రాయదుర్గం నియోజకవర్గం నుండి కాలవ శ్రీనివాసులు ఎమ్మెల్యేగా గెలిస్తే ఉంతకల్లు వద్ద రిజర్వాయర్ పూర్తి అవుతుందని, జగన్ పార్టీ అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి గెలిస్తే ఏమి అభివృద్ధి చేయలేరని అధికారులతో మాట్లాడి నిధులు తెచ్చుకునే సత్తా ఆయనలో లేదన్నారు. గతంలో మెట్టు గోవిందరెడ్డి ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా ఏపీఐఐసీ చైర్మన్గా పదవులు చేపట్టి రాయదుర్గం నియోజకవర్గానికి ఒరగబెట్టిందేమీ లేదన్నారు. ఎందుకు ఉపయోగం లేని మెట్టు గోవిందరెడ్డి రాయదుర్గం నియోజకవర్గానికి అవసరమా అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ బలరాంరెడ్డి, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు కొత్తపల్లి మల్లికార్జున, మాజీ జడ్పీటీసీలు కుమ్మరి మల్లికార్జున, వాణిజగన్నాథ్ రెడ్డి, తెలుగు రైతు నియోజకవర్గ అధ్యక్షులు ఎర్రగుంట్ల వెంకటేశులు, టీడీపీ నాయకులు ముల్లంగి నారాయణస్వామి, మాలపాటి ధనంజయ, ఉప్పరహాల్ స్వామి, పయ్యావుల మోహన్, గోరంట్ల వేంకటేశులు, ముల్లంగి భాస్కర్, మహేంద్ర, పయ్యావుల నాగరాజు, సాల్లపురం బాబు, గ్యాస్ గోవింద, మాజీ సర్పంచ్లు బెళ్లీ హనుమంత రెడ్డి, కేశప్ప సైకిల్ షాపు హనుమంత, మల్లీడుశీన, ఐటీడీపి అధ్యక్షులు కుమార్, మాజీ ఎంపీటీసీ తిప్పేస్వామి, కావలి రాము, కే సోమప్ప, దివాకర్



# మెట్టు గోవిందరెడ్డి,ఆధ్వర్యంలో 20 కుటుంబాల

బొమ్మనహాల్ మన జనప్రగతి ఏప్రిల్ 15:- బొమ్మనహాల్ మండల కేంద్రంలో రాయదుర్గం నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి వారి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కురబ సామాజిక వర్గంనికి చెందిన పలువురు కార్యకర్తలు టిడిపి వీడి 20 కుటుంబాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవింద్ రెడ్డి చేతుల మీదుగా పార్టీ కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు, చేరారు, ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, అభిమానులు వైసిపి కుటుంబ సభ్యులు



# షూటర్‌తో టీడీపీ నేతలు కొట్టించారు

**- మంత్రి బొత్స సత్యనారాయణ**

విశాఖపట్నం మన జనప్రగతి ఏప్రిల్ 15:- మొన్న విజయవాడలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సీఎం జగన్ రెడ్డిని టార్గెట్ చేస్తూ ఒక షూటర్‌తో టీడీపీ నేతలు కొట్టించారని మంత్రి బొత్స సత్యనారాయణ ఆరోపించారు. సోమవారం నాడు విశాఖలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఆ రోజు రాయితో జగన్‌ని కొట్టించడం, నిన్న గులక రాళ్లతో దాడి చేయించుకోవడం ఎందుకని ప్రశ్నించారు. జగన్ యాక్టర్ కాదు, రియల్ ఫైటర్ అని కొనియాడారు. టీడీపీ అధినేత చంద్రబాబు నిన్న గాజువాక సభలో చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరంగా ఉన్నాయని విరుచుకుపడ్డారు. తాను దేన్ని డ్రామా అననని చెప్పారు. అప్పట్లో అలిపిరిలో చంద్రబాబు మీద బాంబు దాడి జరిగితే దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి దీక్షకు దిగారని గుర్తుచేశారు. ఫ్యాన్ తుప్పు పట్టిందని టీడీపీ నేతలు అంటున్నారని.. మరి సైకిల్ గుర్తు ఏమన్నా షైనింగ్‌గా ఉందా అని ప్రశ్నించారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను ముందు పిఠాపురంలో గెలవాలని.. ఆ తర్వాత జనసేన అభ్యర్థులను గెలిపించుకోవాలని సవాల్ విసిరారు. తనను పిఠాపురంలో గెలిపించమని పవన్ ప్రాధేయపడుతున్నారని ఎద్దేవా చేశారు. వలంటీర్ వ్యవస్థ మీద పవన్, చంద్రబాబు అసత్య ప్రచారాలు చేశారని మండిపడ్డారు. వలంటీర్లపై ఎన్నో అంభాడాలు మోపారని ధ్వజమెత్తారు. ఆడపిల్లలు మాయమవడానికి కారణం వలంటీర్లే అని చెప్పలేదా అని నిలదీశారు.



# అగ్నిప్రమాదాలపై అవగాహన

ప్రొద్దుటూరు, మన జన ప్రగతి ఏప్రిల్ 15:- అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా రెండవరోజు సోమవారం స్థానిక శివాలయం సెంటర్, ఆర్టీసీ బస్టాండ్, రాజీవ్ సర్కిల్ నందు వాటర్ డెమో ద్వారా అవగాహన కల్పించారు. ఇందులో లాంగ్ బ్రాంచ్, షార్ట్ బ్రాంచ్, ఆక్రాన్ నాజిల్, డిఫ్యుసర్ బ్రాంచ్, ట్రిపుల్ పర్పస్ నాజల్, పొగనిండిన ప్రదేశాలలో వాడే రివాల్వింగ్ బ్రాంచ్, ఫోం బ్రాంచ్ మొదలగు పరికరాలు పనిచేయు విధానం వాటర్ డెమో ద్వారా చూపించారు. అనంతరం కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక అధికారి రఘునాథ, సిబ్బంది పాల్గొన్నారు.

# గ్యాస్ పైపులైన్ లీక్.. భారీగా ఎగిసిపడుతున్న మంటలు

విజయవాడ మన జనప్రగతి ఏప్రిల్ 15:- ఏలూరు జిల్లా ముదినేపల్లి మండలం పెనుమల్లిలో గ్యాస్ పైపులైన్ లీకవడంతో భారీగా మంటలు ఎగిసిపడుతున్నాయి. గమనించిన స్థానికులు పోలీసులు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారమిచ్చారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. ప్రధాన రహదారి వెంబడి గ్యాస్ పైపులైన్ లీకవడంతో రోడ్డుకు ఇరువైపులా వాహనాల రాకపోలను నిలిపివేశారు. కైకలూరు అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రమాదంలో ఎలాంటి ప్రాణ, ఆస్తినష్టం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

PRINTER, PUBLISHER AND OWNED BY **YADATI VIVEKANANDA REDDY YADAV**, AND PRINTED AT M/S GOKUL PUBLICATIONS, # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), PUBLISHED AT # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), Editor : YADATI VIVEKANANDA REDDY YADAV, E-Mail :manajanapragathi@gmail.com, Cell : 8125555507 RNI No : - APTEL/2021/80174